# HANNA KRUPA

**Christian Devotional Monthly Magazine**

**సంపుటి : 8** **సంచిక : 12**

ప్రభువగు యెహోవాయే నాకు బలము

## విషయసూచిక


| | | |
|---|---|---|
| నా కుటుంబము... | ఛీఫ్ ఎడిటర్ | 3 |
| చాలని నేను- | కంచర్ల ప్రభుదాసు, నెల్లూరు | 4 |
| ప్రజాపతిబలియాగం | రెవ.జె.లాజరస్, జమ్మలమడుగు | 6 |
| శాశ్వత రక్షణ | రెవ.డా॥కె.జోసఫ్, ఒంగోలు | 8 |
| అమృతధార | డా॥ కె. డేవిడ్‌లివింగ్‌స్టన్, మార్కాపురం | 27 |
| సాక్ష్యము | డా॥చిక్కాల ఫ్రెడరిక్ నతానియేల్ | 12 |
| మదర్ తెరీసా | శ్రీ యడవల్లి ప్రసాదరావు, హైదరాబాద్ | 14 |
| విశ్వాసంలో ఓ మెట్టు | కొడవటికంటి | 16 |
| మే నెల ప్రశ్న | పంతగాని గ్రేషియస్ | 18 |
| ఇది పరిశుద్ధాత్మయేనా? | శ్రీ దేవిడ్ మింగ్స్, బైబిల్ ఉపదేశిని, చెన్నై | 19 |
| ప్రేమను పూల్‌చెసిన | డా॥పి.సతీష్‌కుమార్, హైదరాబాద్ | 20 |
| భాషలు ఒక విశ్లేషన | పాస్టర్ టి. సుధాకర్, ఒంగోలు | 22 |
| సాక్ష్యము | బ్రదర్ మందుల జేకబ్ | 25 |
| యేసు కథ | కొడవటికంటి | 29 |
| న్యూస్ | హన్నాకృప డెస్క్ | 31 |



**చిరునామా :**

**కొడవటికంటి సామ్యేల్ రాజేంద్ర**

చీఫ్ ఎడిటర్

**హన్నాకృప**

పోస్ట్‌బాక్స్ - 51, 54-1-23(ఎ)

కృపాదానంవీధి, క్లాపేట,

6వ లైను, ఒంగోలు- 1.


హన్నాకృప

ఆధ్యాత్మిక మాస పత్రిక


Founder :

**Kodavatikanti Emmanuel Rajendra,** B.A.,B.L.,

Editor :

**Nathaniel R. Kodavatikanti,** B.Th.,M.A.,(M.Phil)

Cell : 9908822365

Hon. Editor :

**Rev. K. Vijaya Chandra**

Pastor, HKMC, Bangalore

Hon. Advisor :

**Yadavalli Prasada Rao**

D.A.O.,G.H.M.C., Hyderabad

Patrons :

**Dr. Y.S. Purushotham Reddy**

Superintendent, Rajareddy Hospital

Pulivendula

**Rev. Dr. K. Joseph**

Director, I.E.R.F. Ongole

**Rev. Dr. M.S. Santhavardhan**

Director, Good News Messengers, Guntur



**ఆన్‌లైన్ అకౌంట్ నెం. : 10957294362**

**బ్రాంచి నెం. : 0890 స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

**కె. సామ్యేల్ రాజేంద్ర, కృపాదానంవీధి, క్లాపేట, ఒంగోలు**

**సెల్: 9866716506**

# నా కుటుంబము



ప్రతి సంవత్సరము మే నెలలో కుటుంబ దినమును ప్రపంచమంతా వేడుక చేసుకుంటుంది. ఉపాధ్యాయ దినము, తండ్రుల దినము, తల్లుల దినము, అదే విధమైన ప్రాముఖ్యత కుటుంబమునకు ఇవ్వబడుతుంది.

ఎన్నికలు జరిగేటప్పుడు రకరకాల సంస్థలు పార్టీల బలాబలాల విషయం సర్వే చేస్తుంటాయి. అయితే మనం నివశించే ప్రాంతంలో కాని మన ఊరిలో కాని నివశించే కుటుంబాలు ఎక్కువకాలం సంతోషంగా ఉండే కుటుంబాలు లేక సంతోషకరమైన కుటుంబాలు నెమ్మదిగా జీవించే కుటుంబాలు విఫలమైన కుటుంబాలు దుఃఖ పూరితమైన కుటుంబాలు సర్వే చేస్తే ఏ రకమైన కుటుంబాల సంఖ్య ఎక్కువ వస్తుంది?

సరే, అవన్నీ ప్రక్కన పెడితే నేను నివసించే నా కుటుంబము సంతోషకరమైనదా? కాదా? అని ఆలోచిస్తే అసలు సంతోషము లేకపోవడానికి సంతోషం కలిగి ఉండటానికి మూలం ఎవరు? ఎందుకు అని కుటుంబం లోని ప్రతి ఒక్కరూ ఆలోచించుకోవలసిన అవసరం వుంది.

నా వరకు వస్తే కుటుంబ యజమానిగా నేనున్నంత కాలము నాకు భయపడికాని, గౌరవించికాని నా కుటుంబం నెమ్మదిగా ఉంటుంది. నేను మరణించిన తర్వాత అన్ని విషయాల్లో అందరూ స్వతంత్రంగా ఆలోచిస్తారు, పంచుకుంటారు, తగులాడుకుంటారు. ఇది లోక సహజం.

మా పేటలో పాతిక కుటుంబాలు గతించిన తర్వాత ఒకప్పుడు వైభవంగా వెలిగిన ఇళ్ళు స్మశాన వాటికవలె పాడు పడినవి. ఎందుకు? ఇంటి యజమాని పోయిన తర్వాత మిగిలిన వారు త్యాగపూరిత మనసు దేవుని మనసు లేనివారైనారు.

నాకు తెలిసిన ఒక దైవజనుడు గతించిన తర్వాత ఆయన ఆస్తిని కుమారులందరూ ఏ పేచీ లేకుండా పంచుకున్నారు. ఆ విధంగా ఆ దైవజనుడు తన బిడ్డలను తన కుటుంబమును మలచుకున్నాడు. మరియొక పట్టణములో ఒక దైవజనునికి తొమ్మిదిమంది సంతానం. ఆయన వెళ్ళిపోయాడు. ఆయన వెళ్ళిపోకముందే వారి పెద్ద కుమారుడు అన్నదమ్ములు, అక్కచెల్లెండ్రందరు పెళ్ళిళ్ళు అయిపోయి పలు పట్టణాలలో జీవిస్తున్నారు. వారందరూ ప్రతి సంవత్సరం ఒకరోజు నిర్ణయించుకొని కుటుంబ సభ్యులందరు కలుసుకోవాలని సూచించారు. ఏ తారీఖున? తల్లిదండ్రులు ఒకటై కుటుంబాన్ని ఏర్పాటు చేసిన తారీఖున. ఇప్పుడు ఆ కుటుంబ యజమానులు ఇద్దరు లేకపోయినా వారు కుటుంబము ఏర్పాటు చేసి తొమ్మిదిమంది బిడ్డలను ప్రభువులో పెంచి ఈ లోకాన్ని వదలి వెళ్ళి పోయినా వారు ఏర్పాటు చేసిన కుటుంబము ఈ లోకములోనే నిలచి యున్నది. ఎంత గొప్ప ధన్యత. మన కుటుంబం ఆలాగున జీవించాలని ప్రభువు కోరిక. ఆయన అసాధ్యాలను మన జీవితములో సాధ్యము చేసే దేవుడు. అయితే మనం కుటుంబ సమేతంగా ఆయనలో నిలచియుండాలని ఆయన కోరుతున్నాడు.

అబ్రాహాము దీవించబడటానికి కారణము ఆయన కుటుంబము. 'ఎట్లనగా యెహోవా అబ్రాహామును గూర్చి చెప్పినది అతనికి కలుగుజేయునట్లు తన తరువాత తన పిల్లలును తన యింటివారును (కుటుంబమును) నీతి న్యాయములు జరిగించుచు, యెహోవా మార్గమును గైకొనుటకు అతడు వారికాజ్ఞాపించునట్లు నేనతని నెరిగియున్నానని' ఆది. 18:19.

అయితే నా చిత్తానుసారుడని దేవునిచే చెప్పబడిన ప్రవక్తయైన దావీదు రాజు యొక్క సంగతి – నీవు యెహోవా మాటను తృణీకరించి ఆయన దృష్టికి చెడుతనము చేసితివేమి నీ యింటి వారికి (కుటుంబమునకు) సదాకాలము యుద్ధము కలుగును. ఆయన కుటుంబ జీవితము భయంకరమైనది.

కాబట్టి మనం మన కుటుంబాలను ప్రేమిస్తే దేవుని ధర్మశాస్త్రమును నిరంతరము ధ్యానించవలసిందే.

సాక్ష్యము 6

# చాలని నేను - చాలిన నా ప్రభువు

( రెవ. కంచర్ల ప్రభుదాసు )

1989వ సంవత్సరములో విజయవాడ, క్రిష్ణాకెనాల్, ఆంధ్ర మహాసభలలో దైవ సందేశము అందించు తరుణములో ఒక సమయంలో శ్రీ పూర్ణ చంద్రరావు అనే వృద్ధుడు నన్ను దగ్గరకు తీసుకొని వాక్యపరిచర్యను గూర్చి తన హృదయములో కలిగిన ఆనందాన్ని పంచుకుంటూ బాబు మీకు ఎంత మంది పిల్లలు అని అడిగారు. మా కుటుంబ పరిస్థితి చెప్పి ఇద్దరు పిల్లలను పెంచుకుంటు న్నాము అని చెప్పాను. ఆ మాటలకు అతను ఇంక పదిమందిని పెంచుకున్నా నీవు తండ్రివి కాలేవు కాని పిల్లలు డజను మంది అవుతారు. ఇప్పుడే బోధించావు అద్భుతాలు ప్రభుయేసు హస్తగతాలు అని, నీ జీవితములో అలాంటివి జరగవా అన్నాడు? అనాటి నుండి బలహీనత గ్రహించి మేము ఇరువురము ప్రభువా మా మీద ఈ నింద తీసివేసి మాకు బిడ్డను దయచేయమని ప్రభువు పాద సన్నిధిలో కన్నీటితో వేడుకున్నాము. వివాహము అయి 22 సంౢలు దాటిన అద్భుతకరుడు అయిన దేవుడు మరలా ఆ ద్వారాన్ని తెరిచాడు. మరలా అదే పరిస్థితులు కలిగినప్పుడు మేమెంతగానో ప్రేమించిన డాక్టర్ యడ్నా చలపతిగారు నా భార్య రెండవ నెలలోనే తన గృహములో చేర్చుకొని దాదాపు ఆరు నెలలు సమస్తము సమకూర్చి పరిచర్య చేశారు. డాక్టరు బేర్, శ్రీమతి కీ.శే. మాలతి సుందర్, శ్రీమతి డాక్టరు లలిత దేవరాజ్ ఊలాలు ఎంతో గొప్ప సాయము, ప్రోత్సాహము అందించారు. కాని ఎనిమిదవ నెలలోనే పెరుగుదల తగ్గి స్కానింగ్‌లో సరైన రిజల్టు రాక బిడ్డపై నమ్మకము లేక ఇక్కడ ఆపరేషన్ చేసి బిడ్డను తీసివేయాలి అని డాక్టరు నిర్ణయించగా కీ.శే. డాక్టరు మాలతిగారు అందుకు అంగీకరించక రాయవేలూరు వెళ్ళాలి అని గట్టిగా పట్టుబట్టారు. అప్పుడు డాక్టర్ శ్రీ పి. సుందర్‌గారు రాయవేలూరు తీసుకొని వెళ్ళారు. ఆ సమయంలో ఆ పరీక్షలు అయిన తరువాత గర్భములో బిడ్డ మూమెంట్స్ లేవని 1990 డిసెంబర్ 27వ తేదీన ఆపరేషన్ చేసి తీయగా 750 గ్రా బరువు కలిగిన పాప కొన ఊపిరితో బయటకు వచ్చింది. అద్భుతకరుడైన యేసుప్రభువుపైవున్న విశ్వాసంతో మానవ ప్రయత్నంతో మీరు ఇంకుబేటర్‌లో పెట్టండి అద్భుతకరమైన దేవుడు ఆశ్చర్యకార్యము చేస్తాడు అని విశ్వాసం పెట్టాము. మా రక్షణకర్త అయిన యేసు మమ్ములను తల్లిదండ్రులను చేశాడు. ఆయనకు స్తోత్రములు. వేలూరులో వున్న 105 రోజులు అక్కడ పరిచర్యలో కూడా మాకు ద్వారం తెరిచాడు. ప్రతివారములో మంగళవారము నుండి శనివారము వరకు చాపల్‌లో వాక్య సందేశము అందించే అవకాశము రెవ. ఇమ్మానియేల్ చాప్లిల్ ద్వారా ఏర్పాటు చేయబడింది. ఆ పరిచర్యలో ఇద్దరు డైరెక్టర్‌లు అందులో ఒకరు డాక్టర్ కార్మన్‌గారు. వారు హాస్పిటల్లో ఆఫీసుకు వెళ్ళి మా హాస్పిటల్ బిల్లులు అన్నీ వారికే పంపమని చెప్పారు. మా సేవలో ప్రియులైన శ్రీ డి. యేసుపాదము డిప్యూటి కమీషనర్, కమర్షియల్ టాక్సెస్, చిత్తూరు వారిని నాలుగు మాసముల కాలము అంటే మేము హాస్పిటల్లో ఉన్న నాలుగు నెలలు చిత్తూరులో ప్రతివారము కారులో మా వద్దకు వచ్చి భోజన వసతులు సకల సదుపాయాలు అన్ని వేలూరులో కలుగజేశారు. ఎంత ఆశ్చర్యకరుడో ప్రభుయేసు. మన కొరకు ఆయన ప్రణాళికలు, ఆయన సహకారము అద్భుతము. ఆయన దివ్యమైన సన్నిధి ఎంతగానో అనుభవించాము. ప్రతి రాత్రి ఎక్కడో ఒక స్థలములో దైవసందేశము అందించాము. మనము ఆయన పరిచర్య చేస్తే ఆయన మనలను ఎంతగా ఆదుకుంటాడో మా జీవిత అనుభవములో నేర్చుకున్నాము. మేము పెంచుకున్న ఇద్దరికి చక్కగా వారికి ఇవ్వవలసినవి అన్నీ ఇచ్చి నెల్లూరులోనే ఘనముగా వివాహం చేసి ఏ కొరత లేకుండా వారి అత్తగారి ఇళ్ళకు పంపించాము. ఇప్పుడు నాకు వున్న బాధ్యత నా కుమార్తె మేరి అమూల్య కొరకు ప్రార్థించండి. ఆ సమయంలో బాప్టిస్టు చర్చి డౌనీ హాల్ వారు మాకెంతో సహకరించారు. ప్రార్ధన సమాజము వారు నెల్లూరులో అనేక సంఘాల వారు ప్రార్ధించారు. వారికి అందరికి మా నిండైన వందనాలు.

ఇంకా కొన్ని పరిచర్య సంఘటనలు :

ప్రభువు మితిలేని కృపలో పెద్ద మహాసభలే కాకుండా అనేక సదస్సులలో బాప్టిస్టులే కాక అనేక డినామినేషన్‌లలో, వందలాది సంఘాలలో ప్రతిష్ఠించడానికి, కొన్ని సంఘాలు సెంటినెరిలలో వాక్యోపదేశము అందించుటకు, బొంబాయి, బిలాయి, హుబ్లి, బెంగుళూరు, చెన్నైలలో డైమండ్ జూబ్లి మరియు ఇంకా పలు విధములైన వార్షికోత్సవములలో పరిచర్యలో ఎంతగానో ప్రభువు తన దివ్యమైన హస్తంతో నన్ను మలిచి నత్తివాడిని వాడుకో కలిగినాడు.

సాహిత్యములో దేవుడు నాకు ఇచ్చిన తెలుగు సాహిత్యాన్ని నా స్కూలు దినాలలో అనేక గేయాలు, రచనలు ఆయా పత్రికలలో నవలలుగా వ్రాయగలిగి కొంత ధనాన్ని పొందగలిగాను. ప్రభువు చేత రక్షింపబడిన నాటి నుండి నేటి వరకు సాహిత్య పరిచర్య అనేక క్రైస్తవ మాస పత్రికలలో దాదాపు ఐదు సంవత్సరాలు 'యస్.టి.బి.సి. దీపిక' పత్రిక సంపాదకునిగా నడపగలిగిన భాగ్యము దేవుడు అనుగ్రహించాడు. రెవ. వరుచిదళవాయిగారు రేడియోలో ఈస్టర్, గుడ్‌ఫ్రైడే సందేశాలు ఇచ్చుటకు అవకాశముకలిగించాడు. 1982, 83లలో కీ.శే. జార్జి జీవజలాలలో దాదాపు ఒక 30 సందేశాలు ఇచ్చే అవకాశాన్ని కలిగించారు. వీరికి వీరి కుటుంబాలకు నా ధన్యవాదములు. మహాసభలో కీ.శే. బ్రదర్, జి.జాన్‌గారు నేను చిన్నవాడినైనా వారితో కలిసి మాట్లాడవలసిన వచ్చినప్పుడు, ఎన్నో ప్రోతాసహకరమైన సంగతులతో నన్ను బలపరిచారు. వారికి నా ధన్యవాదములు.

1985లో ఒక మాసపత్రిక ఏ విదేశీ సహాయము లేకుండా ఒక దశాబ్దం నడపాలి అని ప్రార్థించి 'విడుదల' అనే పేరుతో ప్రారంభించాము. ఆ పత్రికను అనేకమంది ప్రోత్సహించి గొప్పగొప్ప రచనలు అందించి ఆర్థికంగా ప్రోత్సహించి కొంత సహకారాన్ని అందించారు. ఆ పత్రికకు ఆర్థిక లోటుపాట్లు ఎదురై ఒక దశాబ్దం నడిచి ఆగవలసి వచ్చింది. మేము ఎంతో ప్రార్థించాము. ఈ పత్రిక మా అనంతరం కూడా కొనగాలి అనే కోరికను ప్రభువు పాదాల దగ్గర పెట్టాము. తెలియని రీతిగా ఒకరోజు మా సేవా పరిచర్యలో మాకు సన్నిహితుడైన ప్రియుడు శ్రీ ఇందుపల్లి రత్నకుమార్, బ్యాంకు మేనేజర్, కరీంనగర్, వారి సతీమణి ప్రమీలమ్మగారు మా ఇంటికి వచ్చి దేవుడు వారికి కలుగజేసిన అత్యంత సేవాభారము కలిగి ఈ పత్రికను వారు నడిపించుటకు సమర్పించుకొని వారి తండ్రి కీ.శే. ఆదాముగారు సంతానము అంతా కలిసి నేటికి ఐదు సంవత్సరాలు ఈ పత్రిక పరిచర్యను ఎంతో భారమైనా కొనసాగించారు. వారు, వారి బిడ్డలు కూడా ఈ పత్రిక పరిచర్య కొనసాగిస్తాము అని తెలియపరచడం మాకెంతో ఆనంద దాయకమైన అనుభవము. మా చిరు కోరికను తన పాద సన్నిధిలో ప్రభువు నిలిపిన రీతినిబట్టి ప్రభువుకు లెక్కలేనన్ని స్తోత్రములు. ఈ సాహిత్య పరిచర్యలో 2002 ఫిబ్రవరి నుండి ది లోన్ స్టార్ తెలుగు బాప్టిస్టు మొదటి సంఘములో 'సంఘజ్యోతి' అనే పేరు మీద ఒక నాలుగు పేజీల వాక్యోపదేశము సంఘ కార్యక్రమములు, క్రమముగా నేటికిని ప్రచురింపబడుతున్నాయి. ప్రభువు చిత్తమైతే 'ది లోన్ స్టార్' అనే పేరుతో ఒక ద్విమాస పత్రిక వెలువడాలి అని ప్రార్థించుచున్నాము.

2000 సంవత్సరము విజయవాడలోని పి.డబ్ల్యు.డి. గ్రౌండ్‌లో డా॥ మాదాసు జాషువాగారు ఆంధ్ర మహాసభలను నిర్వహించారు. ఆ సభలలో వాక్యోపదేశం చేయుటకు నాకు మంచి తరుణం అనుగ్రహించారు. ఆ సందర్భమున కీరవాణి గారు ప్రతిదినము సంగీతం వినిపించేవారు. మా పరిచర్యలో డా॥ మాదాసు జాషువాగారు, వారి శ్రీమతి గ్రేస్ జాషువా గారు మమ్ములను ఎంతగానో వాక్య పరచర్యకి వాడుకుంటూ ప్రోత్సహిస్తుండేవారు. చిన్నపిల్లల సండేస్కూల్ పరిచర్య బహు బాగా అభివృద్ధి చెందింది. సండేస్కూలు సూపరింటెం డెంట్‌గా వున్న శ్రీమతి సత్యవతి జాకబ్‌గారు బాగా కృషి చేశారు. టీచర్స్ సంఖ్య బాగా పెరిగి శ్రీమతి సీతాలక్ష్మిగారు, శ్రీమతి నయోమి అశోక్‌గారు, శ్రీమతి అనిత సునీల్‌గార్లు కలసికట్టుగా మంచి సండేస్కూలు నారుమడిని పెంచు తున్నారు. శ్రీ జి.డి.డి. కుమారుగారు డ్రామా వేయించుటలో వ్రాయుటలో ఎంతో ప్రోత్సాహ కరంగా వున్నారు. శ్రీమతి జ్యోతి డగ్లస్‌గారు కూడా అనేక భాషలలో చిన్నపిల్లలకు చక్కటి పాటలు అందిస్తున్నారు. శ్రీ జి. దిలీప్‌గారు ప్రతి సంవత్సరం పిల్లలకు బహుమతులు అందిస్తున్నారు.

(సశేషం)

సీరియల్

# ప్రజాపతి బలియాగం

2

**3వ దినము :** దేవుడు ఆకాశము క్రిందనున్న జలములొక చోటనే కూర్చబడి ఆరిన నేల కనబడుగాకని పలుకగా ఆ ప్రకారమాయెను. దేవుడు ఆరిన నేలకు భూమి అని పేరు పెట్టెను. జలరాశికి ఆయన సముద్రములని పేరు పెట్టెను. అది మంచిదని దేవుడు చూచెను. దేవుడు గడ్డిని విత్తనము లిచ్చు చెట్లను భూమి మీద తమ తమ జాతి ప్రకారము తమలో విత్తనములుగల ఫల వృక్షములను మొలిపించగా అది మంచి దని దేవుడు చూచెను. ఆకాశములను సృజించి వాటిని విశాల పరిచి భూమిని అందులో పుట్టిన సమస్తమును పరచి దాని మీదనున్న జనులకు ప్రాణమును దానిలో నడచు వారికి జీవాత్మను ఇచ్చుచున్న దేవుడు యెహోవా. యిర్మీయా 42:5 'నేను భూమిని చూడగా అది నిరాకారముగాను శూన్యము గాను ఉండెను. ఆకాశము తట్టు చూడగా అక్కడ వెలుగు లేకపోయెను. దేవుడు వెలుగు కమ్మని ఆజ్ఞ ఇవ్వగా వెలుగు కలిగెను. యిర్మీయా 4:23 'నేను భూమికి పునాదులు వేసిన ప్పుడు నీవెక్కడనుంటివి నీకు వివేకము కలిగియున్న యెడల చెప్పుము. దాని స్థంభములు పాదులు దేనితో కట్టబడినవో చెప్పుము. ఉదయ నక్షత్రములు ఏకముగా కూడి పాడినప్పుడు దేవదూతలందరునూ దేవుని కుమారులందరునూ ఆనందించి జయ ధ్వనులు చేసినపుడు దాని మూలరాతిని వేసిన వాడెవడు?' యోబు 38:4-7. ప్రభువా నీవు ఆదియందు భూమికి పునాది వేసితివి. ఆకాశము కూడా నీ చేతి పనులే. అవి నశించును కానీ నీవు నిలిచియుందువు. అవన్నీయు వస్త్రమువలె పాతగిలును, ఉత్తరీయమువలె వాటిని మడచి వేతువు. అవి వస్త్రమువలె మార్చబడును' హెబ్రీ. 1:10-12. 'ఆ ఇరువది నలుగురు పెద్దలు సింహాసనమునందు ఆసీనుడై యుండు వాని యెదుట సాగిలపడి, యుగయుగములు జీవించుచున్న నమస్కారము చేయుచు- ప్రభువా, మా దేవా, నీవు సమస్తమును సృష్టించితివి, నీ చిత్తమునుబట్టి అవి యుండెను. దానిని బట్టియే సృష్టింబడెను గనుక నీవే మహిమ ఘనత ప్రభావములు పొంద నర్హుడవని చెప్పుచు తమ కిరీటములను ఆ సింహాసనము ఎదుట వేసిరి' ప్రక. 4:10. 'నేను వెలుగును సృజించిన వాడను, అంధకారమును కలుగ జేయువాడను, సమాధానకర్తను, కీడును కలుగజేయు వాడను నేనే యెహోవా అను నేనే వీడన్నింటినీ కలుగజేయు వాడను' యెషయా 45:7. 'ఆకాశములు యెహోవా వశము భూమిని ఆయన నరులకిచ్చియున్నాడు' కీర్తన. 115:16. 'నీవు భూమిని స్థాపించితివి అది స్థిరముగానున్నది. సమస్తము నీకు సేవ చేయుచున్నవి. కావున నీ నిర్ణయము చొప్పున అవి నేటికిని స్థిరపడియున్నవి' కీర్తన 119:19. ఆయన ఆకాశ మును, భూమిని, సముద్రమును దానిలోని సర్వమును సృజియించిన వాడు. ఆయన ఎన్నడునూ మాట తప్పని వాడు.

'శూన్య మండలముపైని ఉత్తర దిక్కుననున్న ఆకాశ విశాలమును ఆయన పరచెను. శూన్యముపైని భూమిని వ్రేలాడ చేసెను. వాటి క్రింద మేఘములు చినిగిపోకుండ ఆయన తన మేఘములలో నీళ్ళను బంధించెను. దాని మీద మేగమును వాయపింపజేసి ఆయన తన సింహాసనపు కాంతిని మరుగు పరచెను. వెలుగు చీకటుల సరిహద్దుల వరకు ఆయన జలము లకు హద్దు నియమించెను' యోబు 26:7-10. 'భూమియు దాని సంపూర్ణతయు లోకమును దాని నివాసులును యెహోవావే. ఆయన సముద్రముల మీద దాని పునాది వేసెను ప్రవాహ జలముల మీద దాని స్థిరపరచెను' కీర్తన. 24:1,2. వెండికి గని కలదు. పుటము వేయు సువర్ణమునకు స్థలము కలదు. ఇనుము మంటిలో నుండి తీయుదురు. రాళ్ళు కరిగించి రాగి తీయుదురు. మనుష్యులు చీకటికి అంతము కలుగుజేయుదురు (నీటి నుండి, బొగ్గు నుండి కరెంటు చేయుదురు). గాఢాంధ కారములోను మరణాంధకారములోను ఉండు రత్నములను వెదకుచు వారు భూమ్యంతముల వరకు సంచరింతురు. జనులు తిరుగు స్థలములకు చాలా దిగువగా మనుష్యులు సొరంగము త్రవ్వుదురు. వారు పై సంచరించు వారి చేత మరువబడుదురు. అచ్చట వారు మానవులకు దూరముగా వుండి అటు ఇటు అల్లాడుచుందురు. భూమి నుండి ఆహారము పుట్టును. దానిలో ప్రతి భాగము అగ్నిమయమై నట్లుండును. దాని రాళ్ళు నీలరత్నములకు స్థానము. దానిలో సువర్ణమయమైన రాళ్ళున్నవి. మరియు ఇవిగాక భూమి లోపల పెట్రోలు, కిరోసిన్, గ్యాస్ మొదలగు ఇంధనములు దేవుడు ఏర్పాటు చేసియున్నాడు.

**4వ దినము :** దేవుడు పగటిని, రాత్రిని వేరు పరచునట్లు ఆకాశ విశాలమందు జ్యోలు కలుగుగాకనియు అవి సూచనలను కాలములను దిన సంవత్సరములను సూచించుటకై యుండునుగాకనియు పలికెను. ఆ ప్రకారమాయెను. దేవుడు ఆ రెండు జ్యోతులను అనగా పగటిని ఏలుటకు పెద్ద జ్యోతిని, రాత్రిని ఏలుటకు చిన్న జ్యోతిని నక్షత్రములను చేసెను. భూమి మీద వెలుగిచ్చు టకును పగటిని, రాత్రిని ఏలుటకును చీకటిని వేరు పరచుటకును దేవుడు ఆకాశ విశాలమందు వాటి నుంచెను. 'పగటికి పగలు బోధ చేయుచున్నవి. రాత్రికి రాత్రి జ్ఞానము తెలుపుచున్నది' కీర్తన. 19:2. 'భూమి నిలిచియున్నంత వరకు వెదకాలమును కోతకాలమును శీతోష్ణములును వేసవి శీత కాలములును రాత్రింబగళ్ళువీను ఉండక మానవని తన హృదయములో అనుకొనెను' ఆది. 8:22. 'సూర్యచంద్రు లారా ఆయనను స్తుతించుడి కాంతిగల నక్షత్రములారా, మీరందరు ఆయనను స్తుతించుడి. పరమాకాశములారా, ఆకాశముపై నున్న జలములారా ఆయనను స్తుతించుడి' కీర్తన 148:3,4. ఋతువులను తెలుపుటకై దేవుడు చంద్రున్ని నియమించెను. గాలికి ఇంత బరువుండవలెనని దేవుడు నియమించినప్పుడు పరిమాణమునుబట్టి జలములకు ఇంత కొలతయని ఆయన వాటిని కొలిచి చూచినపుడు వర్షమునకు కట్టడ నియమించి నప్పుడు ఉరుములతో కూడిన మెరుపునకు మార్గము ఏర్పచినపుడు ఆయన దానిని చూచి బయలుపరచెను. దానిని స్థాపన చేసి దానిని పరిశోధించెను. 'బుగ్గలను, నదులను పుట్టించితివి. నిత్యము ప్రవహించు నదులను నీవు ఇంక జేసితివి పగలు నీదే రాత్రి నీదే సూర్యచంద్రులను నీవే నిర్మించితివి. భూమికి సరిహద్దులను నియమించినవాడవు నీవే. వేసవి కాలము చలికాలము నీవే కలుగజేసితివి' కీర్తన 74:15-17. 'నీ చేతి పనియైన నీ ఆకాశములను నీవు కలుగజేసిన చంద్ర నక్షత్రములను నేను చూడగా నీవు మనుష్యుని జ్ఞాపకము చేసికొనుటకు వాడేపాటి వాడు? నీవు నరపుత్రుని దర్శించుటకు వాడేపాటివాడు? దేవునికంటే వానిని కొంచెము తక్కువ వానిగా చేసియున్నావు మహిమా ప్రభావములతో వానికి కిరీటము ధరింపజేసియున్నావు. నీ చేతిపనుల మీద వానికి అధికారమిచ్చియున్నావు. గొఱ్ఱెల నన్నిటిని, ఎడ్లనన్నిటిని అడవి మృగములను ఆకాశ పక్షులను సముద్ర మత్స్యములను సముద్ర మార్గములలో సంచరించు వాటిన న్నిటిని వాని పాదముల క్రింద నీవు ఉంచియున్నావు. యెహోవా మా ప్రభువా భూమియందంతట నీ నామము ఎంత ప్రభావము గలది!' కీర్తన. 8:3-9. మీ కన్నులు పైకెత్తి చూడుడి వీటిని ఎవడు సృజించెను. వీటి లెక్క చొప్పున వీటి సమూహములను బయలుదేరజేసి వీటన్నింటికిని పేరులు పెట్టి పిలుచువాడే కదా! దాని తరంగములు ఘోషించునట్లు సముద్రమును రేపు వాడునగు యెహోవా. ఆకాశమందు అగపడు చిహ్నములకు జనములు భయపడుదురు అయితే మీరు వాటికి భయపడకూడదు. 'నేను నిన్ను ఆర్పివేసి ఆకాశమండలమును మరుగు చేసెదను. నక్షత్రములను చీకటి కమ్మజేసెదను, సూర్యుని మబ్బుచేత కప్పెదను, చంద్రుడు వెన్నెల కాయకపోవును' యెహె. 32:7. కృత్తిక నక్షత్రములను నీవు బంధింపగలవా? మృగశిర్షకు కట్లను విప్పగలవా? వాటి వాటి కాలములలో నక్షత్ర రాసులను వచ్చునట్లు చేయగలవా? సప్తర్షి నక్షత్రములను వాటి ఉపనక్షత్రములను నీవు నడిపింపగలవా?' యోబు 38:31,32. ఆయన భూమి మీద వర్షము కురిపించు వాడు, పొలముల మీద నీళ్ళు ప్రవహింపజేయు వాడు. 'అయినను మృగములను విచారించుము అవి నీకు బోధించును. ఆకాశ పక్షులను విచారిం చుము అవి నీకు తెలియజేయును. భూమిని గూర్చి ధ్యానించిన యెడల అవి నీకు బోధించును. సముద్రములోని చేపలును నీకు దాని వివరించును వీటి అన్నింటినిబట్టి యోచించుకొనిన యెడల యెహోవా హస్తము వీటిని కలుగజేసెనని తెలిసికొనలేని వాడెవడు? జీవరాసుల ప్రాణమును మనుష్యులందరి ఆత్మలును ఆయన వశమున నున్నవి గదా' యోబు 12:7-10. 'మరుగు స్థానములో నుండి తుపాను వచ్చును ఉత్తర దిక్కునుండి చలి వచ్చును దేవుని ఊపిరి వలన మంచు పుట్టును జలముల పైభాగమంతయు గట్టిపడును. మరియు ఆయన దట్టమైన మేఘమును జలముతో నింపును తన మెరుపుగల మేఘమును వ్యాపింపజేయును. ఆయన వలన నడిపింపబడినవై నరులకు నివాసయోగ్యమైన భూగోళము మీద మెరుపును మేఘములును సంచారము చేయును ఆయన వాటికి ఆజ్ఞాపించునది యావత్తును అవి నెరవేర్చును. శిక్ష కొరకేగాని, తన భూలోకము కొరకే గాని కృప చేయుటకే గాని ఆయన ఆజ్ఞాపించిన దానిని అవి నెరవేర్చును' యోబు 37:9-13. ఆలోచించుము దేవుడు మహోన్నతుడు మనము ఆయనను ఎరుగము. ఆయన సంవత్సరముల సంఖ్య మితిలేదు.

# శాశ్వత రక్షణ

## (రక్షణ యొక్క శాశ్వత భద్రత)

హెబ్రీ పత్రిక 3వ అధ్యాయంలో 'పరిశుద్ధులైన సహోదరులారా' (3:1) అన్న సంబోధననుబట్టి అది ఎవరికి వ్రాయబడినదో తెలియుచున్నది. ఇప్పటికే దేవునియందు జన్మించిన వారు పరిశుద్ధులు అనియు అట్టి వారికి మాత్రమే పరలోకపు పిలుపు వుంటుంది అనియు తెలియుచున్నది. దేవుని రాజ్యమును చూచుటకును, అందులో ప్రవేశించుట కును తిరిగి జన్మించాలని యేసుక్రీస్తు నికోదేముతో చెప్పాడు (యోహాను 3:3,5). మొదట జన్మించాలి, ఆ పిదప ఎదుగుట ద్వారా సంపూర్ణులమైనప్పుడు పిలుపు పరిపూర్ణ మౌతుంది. ఈ అధ్యాయము దేవుని యిల్లంతటిలో నమ్మకమైన వాడైన మోషే క్రీస్తుకు సాదృశ్యముగా నున్నాడని తెలియజేస్తున్నది. ఐగుప్తు నుండి బయటకు వచ్చి కూడా వాగ్దాన భూమిలో ప్రవేశించలేకపోయిన అవిశ్వాసులైన అనేకమందిలాగా మనము ఉండకూడదని మనలను హెచ్చరించుచున్నది. (18,19 వచనాలు) హెబ్రీ 3వ అధ్యాయము - పరిశుద్ధ సహోదరులారా అని మొదలవుతుంది. దేవుని వలన (దైవ బీజమువలన) జన్మించినవారు మాత్రమే పరిశుద్ధులని పిలవబడతారు. వారు మాత్రమే పరలోక సంబంధమైన పిలుపులో పాలి వారవుతారు. యోహాను 3:5లో యేసుక్రీస్తు నికోదేముతో అతడు క్రొత్తగా జన్మిస్తేగాని దేవుని రాజ్యము చూడటంగాని దేవుని రాజ్యములో ప్రవేశించటంగాని జరుగదని ఖచ్చితంగా చెప్పాడు. ముందు జన్మించటం ఆ తరువాత ఎదుగుదల, సంపూర్ణత, పిలుపుకు తగినట్లుగా నడుచుకొనుట, అసలు జన్మించకపోతే ఇవన్నీ జరుగవు కదా! ఆ తరువాత అధ్యాయం దేవుని కార్యము నెరవేర్చుటలో క్రీస్తుకు సాదృశ్యంగా మోషే కనబడతాడు. ఆ తరువాత ఇశ్రాయేలీయులు అవిశ్వాసంతో కానాను ఏ విధంగా చేరలేకపోయారో ఆ విధంగా మనము ఉండకూడదని హెచ్చరికలు వ్రాయబడ్డాయి. అవిశ్వాసము వలననే అవిధేయత ఏర్పడుతుంది. 18,19 వచనాలలో వారి అవిధేయత వలననే కానానులో ప్రవేశించలేక పోయారని వ్రాయబడింది. అయితే ఒక సంగతి గమనించండి 'ఈ అవిశ్వాసము' వారిని ఐగుప్తు దాసత్వంలో నుండి వారిని విడిపించుటను గురించి కాదు. ఈ అవిశ్వాసము వారిని కానాను చేర్చే విషయంలో దేవుని శక్తిని అనుమానించిన విషయంలోనేనని పాఠకులు గ్రహించాలి. ఇశ్రాయేలీయులను దేవుడు మెడ తిరుగని జనాంగంగా, దుష్టులుగా, భ్రష్టులుగా, వ్యభిచారిణిగా అనేకసార్లు సంబోధించటం జరిగింది. అయినప్పటికి ఇవేమి వారి ఐగుప్తు దాసత్వము నుండి విడుదలకు రక్షణకు ఆటంకము కాలేదు. కాని వారికి వాగ్ధనము చేయబడిన కానానులో మాత్రం ప్రవేశించలేకపోయారు. అంతేకాని (వారు కోరుకున్నప్పటికి) విడుదలను రక్షణను మానుకొని తిరిగి ఐగుప్తు బానిసత్వములోనికి పంపిస్తాను అని అనలేదు. నా విశ్రాంతిలో ప్రవేశించరు అని మాత్రం అన్నాడు. హెబ్రి 3:11 మన క్రియలనుబట్టి కాక తన స్వకీయ సంకల్పమునుబట్టి తన కృపనుబట్టి మనలను రక్షించి పరిశుద్ధమైన పిలుపుతో ఆయన మనలను పిలిచెను. 2తిమోతి 1:9.

4వ అధ్యాయము యేసుక్రీస్తునందు విశ్వసించిన మనకు 3వ అధ్యాయంలోని హెచ్చరికలను జ్ఞాపకం చేస్తుంది. ఇశ్రాయేలీయులకు వాగ్దాన దేశమైన కానాను శుభ సందేశము అందించబడినది. మనకూ దాని సాదృశ్యమైన క్రీస్తు యొక్క రాబోవు రాజ్యాన్ని గూర్చిన సువార్త తెలియజేయబడినది. వారు దేవుని మాటలయందు విశ్వసింపక అవిధేయులై వాగ్దాన దేశమైన కానాను పోగొట్టుకున్నారు. ఆలాగు మనముండ కూడదు. మరొక విషయమేమిటంటే పాపములచేత చచ్చిన వానికి వాక్యానికి విధేయుడైయుండే సామర్థ్యం లేదు. అందు చేత 'మీరు తిరిగి జన్మించాలి'యని యేసు పలికాడు. 1కొరింథీ.10:1-12లో దీనిని విస్తృతమైన రీతిలో ఇశ్రాయేలీయుల యొక్క అరణ్య యాత్ర హెచ్చరికగా వాడారు. వారి అవిధేయత ఐగుప్తు నుండి వారి ప్రాథమిక విడుదలను, రక్షణను పోగొట్టలేదు కాని ప్రణాళికాబద్ధంగా ఏర్పాటు చేసిన కానాను ప్రవేశాన్ని పోగొట్టుకున్నారు (ద్వితీయో.6:22,23). 4వ అధ్యాయం మనలను మన గొప్ప ప్రధాన కాపరియు, దేవుని కుమారుడైన యేసును చూపిస్తూ ఆయన దయనూ, అనుగ్రహాన్ని పొందుటకై సమీపించమని ప్రోత్సహిస్తున్నది.

క్రీస్తు రక్తములో కడగబడకుండా, ఆయన నీతి వస్త్రం ధరించు కోకుండా ఎవరూ కృపా సింహాసనాన్ని సమీపించే అర్హత లేదు (హెబ్రీ. 10:19-22).

5వ అధ్యాయం క్రీస్తు యొక్క మహోన్నతమైన ప్రధాన యాజకత్వాన్ని విడమర్చి చూపుతూ తమకు విధేయులైన వారికి తానే రక్షణాధారమని సూచిస్తుంది. జ్ఞాపకం వుంచు కోవాల్సిందేంటంటే 'ఈ రక్షణ' దేవుడు ఉచితంగా ఇచ్చే 'నిత్యజీవము' కాదు వెయ్యేండ్ల పరిపాలన గురించి. ఈ 'రక్షణ' విధేయతతో ముడిపడి వుంది. ఒకవేళ నిత్యజీవంలో పాలు పొందడానికి విధేయత ప్రాముఖ్యం అనుకుంటే అది షరతుతో కూడినది తప్ప ఉచితం కాదు. ఉదాహరణకి ఒక తండ్రి తనకింకా పుట్టని కుమారునికి విధేయతను ఎలా నేర్పిసాల్తిడు? విధేయత అనేది బిడ్డ పుట్టిన తర్వాతే సాధ్యం కదా! దేవుని ద్వారా పుట్టిన వాడు మాత్రమే దేవునికి విధేయుడై యుండ గలుగుతాడు. దేవుని ఆత్మ తనలో కలిగి యున్నవాడు మాత్రమే దేవునికి విధేయుడిగా ఉండగలడు. ఐదవ అధ్యాయం చివరి భాగం ఎవరికైతే తాను వ్రాయు చున్నాడో వారి ఆధ్యాత్మిక స్థితిని బయలుపరుస్తుంది. నిజానికి వారు ఆత్మీయ పరిపక్వ తను చేరుకోవడానికి బదులు మొదట నేర్చుకున్న కొన్ని విషయాలను మరిచారు. వారిక్కడ చంటి పిల్లలతో పోల్చ బడ్డారు. ఇప్పుడు సమస్య 'నిత్యజీవాన్ని' గూర్చినది కాదు కాని పరిపక్వత, ఎదుగుదలకు సంబంధించింది. కనుక హెబ్రీ పత్రికలో వాడబడిన రక్షణ అను మాట నిత్యజీవానికి సంబంధించినది కాదు. ఇది క్రీస్తు వెయ్యేండ్ల పరిపాలనకు సంబంధించినది.

మనం చివరికి 6వ అధ్యాయానికి వస్తున్నాము. కాబట్టి నిర్జీవ క్రియలను విడిచి, మారుమనస్సు పొందుటయు, దేవునియందలి విశ్వాసమును బాప్తిస్మములను గూర్చియు బోధయు, హస్త నిక్షేపణమును, మృతుల పునరుత్థానమును నిత్యమైన తీర్పును అను పునాది మరల వేయక, క్రీస్తును గూర్చిన మూలోపదేశమునకు సంపూర్ణులమగుటకు సాగిపోవు దము (హెబ్రీ. 6:1-3) పునాది, పుట్టుక అనేవి ఒకేసారి జరిగేవి. పుట్టిన తరువాత ఎదుగుదల, పునాది తరువాత కట్టుబడి. ఈ వాక్యాన్ని కొంచెం దగ్గరగా చూద్దాం. ఒక బాలుడు మొదట పుట్టకపోతే ఎదుగుదల, పరిపక్వత అనేవి వానిలో కనబడవు. పునాది వేయబడకుండా ఒక ఇల్లు కట్టబడదు (1కొరింథీ. 3:11). మనమందరం శరీరులముగా పుట్టాము. ఆ పుట్టుకతో ఆత్మీయతకు సంబంధం లేదు. ఎందుకంటే '...శరీర పుట్టుక వేరు, ఆత్మీయ పుట్టుక వేరు. ఆయన విశేష కనికరము చొప్పున మనలను మరల జన్మింపజేసెను' (1పేతు. 1:1,3). మనము ఆయన వాక్యాన్ని హత్తుకుని నడవాలంటే మొదట మనం ఆత్మీయంగా జన్మించాలి.

దేవుడు నాకనుగ్రహించిన కృప చొప్పున నేను నేర్పరి యైన శిల్పకారునివలె పునాది వేసితిని. మరియొకడు దాని మీద కట్టుచున్నాడు. ప్రతివాడు దాని మీద ఏలాగు కట్టుచున్నాడో జాగ్రత్తగా చూచుకొనవలెను. వేయబడినది తప్ప మరియొక పునాది ఎవడును వేయనేరడు. ఈ పునాది క్రీస్తే. ఎవడైనను ఈ పునాది మీద బంగారము, వెండి, వెలగలరాళ్ళు, కర్ర, గడ్డి, కొయ్యకాలు మొదలగు వాటితో కట్టిన యెడల, వాని వాని పని యెట్టిదో దానిని అగ్నియే పరీక్షించును. పునాది మీద ఒకడు కట్టిన పని నిలిచిన యెడల వాడు జీతము పుచ్చుకొనును. ఒకని పని కాల్చివేయబడిన యెడల వానికి నష్టము కలుగును. అతడు తన మట్టుకు రక్షింపబడును గాని అగ్నిలో నుండి తప్పించుకొన్నట్లు రక్షింపబడును (1కొరింథీ. 3:10-15).

పై వాక్యాలు మన యెదుటనున్న హెబ్రీ పత్రిక 6వ అధ్యాయానికి ఉదాహరణగా వున్నాయి.

మారుమనస్సు పొందిన ప్రతి విశ్వాసి జీవితంలో అతడు విశ్వసించినప్పుడే యేసుక్రీస్తు సిలువలో పూర్తిచేసిన కార్యక్రమము పునాదిగా వేయబడింది. ఆ పునాదికి వారికీ ఏ సంబంధము లేదు. ఆ పునాది వారిలో వేసినవాడు యేసు క్రీస్తు. కట్టుబడి మాత్రమే వారికి సంబంధించినది. అనగా రక్షణ ఉచితంగా యేసు వలన ఇవ్వబడింది. ఈ రక్షణ జీవితములో నడచుట విశ్వాసి జీవిత సరళి మీద ఆధారపడి ఉంది. అయితే ఆయన మూలముగా మీరు క్రీస్తు యేసు నందున్నారు. అతిశయించు వాడు ప్రభువునందే అతిశయిం పవలెను అని వ్రాయబడినది. నెరవేరునట్లు దేవుని మూలముగా ఆయన మనకు జ్ఞానమును, నీతియు, పరిశుద్ధతయు, విమోచనము నాయెను (1కొరింథీ. 1:30,31)

# అమృతధార

(కొండెపోగు బి. డెవిడ్ లివింగ్‌స్టన్, మార్కాపురం)

ఇక్కడే గమనించాల్సిన ముఖ్య విషయం వుంది. అప్పటి వరకు ఏకరాశిగా ఉన్న నేలపై ప్రవహిస్తున్న నాలుగు నదులు కూడా భూమి ఖండాలుగా విరిగి దూరంగా జరిగిపోవడంతో నేలతో తరలిపోయాయి. ఎలా తరలిపోయాయంటే అవన్నీ ఒక ప్రాంతం నుండి ఉద్భవించాయంటే నమ్మలేనంతగా విడిపోయాయి. ఆపై ఆయా ఖండాల్లో కొత్త నదులకు జన్మనిచ్చాయి. కొన్నిచోట్ల అంతర్వాహినులయ్యాయి.

ఖండచలనం జరిగిన తీరు ఇలా ఉంది. సుమారు 25కోట్ల సంవత్సరాలకు మునుపు ఇప్పుడున్న ఖండాలన్నీ ఒకే ఖండంగా సముద్రాలన్నీ ఒకే సముద్రంగా ఉండేవి. ఇక్కడ సంవత్సరాల సంవత్సరాల సంఖ్య ఇదమిద్ధంగా తెలీదు. కాని కధనం ఇలా ఉంది.

ఉత్తరం వైపు పగులు :

భూమిపై రెండు బ్రహ్మాండమైన పగుళ్ళు ఉత్తర దక్షిములుగా ఏర్పడి ఉత్తరం వైపునున్న పగులు మహాఖండాన్ని తూర్పు పడమరలుగా వేరు చేసింది. దీని వలన భూమధ్య రేఖకు ఉత్తరంగా లూరేషియా దక్షిణముగా గోండ్వానా అనే రెండు భాగాలు ఏర్పడినవి.

లురేషియాలో ఉత్తర అమెరికా, గ్రీన్‌లాండ్ యూరేషియా (అరేబియా, ఇండియా లేకుండా) గోండ్వానాలో దక్షిణ అమెరికా, అరేబియాతో చేరిన ఆఫ్రికా, అంటార్కిటికాతో చేరిన ఆస్ట్రేలియా ఇండియాలు ఉండేవి. ఈ పగులు వలన అట్లాంటిక్ సముద్రం ఏర్పడింది.

దక్షిణం వైపు పగులు ఫలితం :

దక్షిణం వైపు పగులు గోండ్వానాను వేరు చేయుటచే దక్షిణ అమెరికా, అరేబియాతో కలిసిన ఆఫ్రికా ఒక ఖండంగాను, అంటార్కిటికా ఆస్ట్రేలియాతో కలిసిన ఇండియా రెండో ఖండంగా విడిపోయాయి.

మూడవ పగులు :

ఆరు కోట్ల సంవత్సరాల తర్వాత మరలా ఏర్పడిన 'Y'ఆకారపు పగులు వల్ల అంటార్కిటికా ఖండం నుండి ఇండియా వేపడి సంవత్సరానికి 30 సె.మీ. ఉత్తర దిక్కుగా ప్రయాణించి టీథిస్ సముద్రం పైగా ఆసియా ఖండపు దక్షిణ అంచును చేరి ఆసియా ఖండంలో భాగమైంది.

నాల్గవ (చివరి) పగులు :

మరియొక పగులు వలన యురేషియా నుండి ఉత్తర అమెరికా ఆఫ్రికా నుండి దక్షిణ అమెరికా వేరుపడి విడివిడిగా పడమర వైపు సాగి పనామా భూసంధి ద్వారా ఒకటిగా కలిసిపోయినవి. అరేబియాతో కలిసి ఆఫ్రికా ఉత్తరమువైపు జరిగినది.

ఇంచుమించు నాలుగు కోట్ల సంవత్సరాల అనంతరం ఆఫ్రికా నుండి అరేబియా విడివడి ఆసియాతో చేరిపోయినది. ఈ మార్పుల వలన ఏదేను అఖాతము ఎర్రసముద్రము ఏర్పడినవి. అంటార్కిటికా నుండి ఆస్ట్రేలియా వేరై ఉత్తరంగా ప్రయాణించింది. అరేబియా, ఇండియాలు ఆసియాతో చేరిన తర్వాత పడమర భాగంలో మిగిలిపోయిన టీథిస్ సముద్రమే నేటి మధ్యధరా సముద్రంగా మారింది. ఇదీ స్థూలంగా ఖండ చలన సిద్ధాంతము.

ఇప్పుడు మన ముందున్న విషయం ఏమిటంటే ఏదేను నదులే ఖండ చలనాల తర్వాత వివిధ ఖండాల్లో దేశాల్లో వివిధ పేర్లతో నదులయ్యాయి. అక్షరాల ఏదేను నుండి వెలసిన నదుల్లో మరో నది అంటే మూడవది టైగ్రిస్ (హిద్దెకెలు) నాల్గవది యూఫ్రటీసు ఈ నదీ తీరాల్లో వెలసిన సుమేరియన్ నాగరికత (మెసపుటేమియా) బాబిలోనియన్, అస్సిరియన్ నాగరికతల గురించి ఆ నదీనదాల వివరాల గురించి మరో అధ్యాయంలో చూద్దాం.

బెయేర్షెబా బావి

ఏదేను నుండి ప్రవహించిన నాలుగు నదుల్లో రెండు నదుల్ని గురించి గతంలో పరిశీలించాం. ఇక ఈ అధ్యాయంలో మిగిలిన రెండు నదుల్ని గురించి తెలుసుకుందాం.

ఏదేను తోట నుండి ప్రవహించిన నదుల్లో మూడవది టైగ్రిస్ కాగా నాల్గవది యూఫ్రటీసు. ఈ రెండు నదుల మధ్యనున్న విశాలమైన మైదానంలో విలసిల్లిన ప్రసిద్ధమైన నాగరికత సుమేరియన్ నాగరికత. దీన్నే మెసపొటేమియా

నాగరికత అని కూడా అంటారు.

ఈ నాగరికత క్రీ.పూ. 2500 కాలానికి చెందినది. యూఫ్రటీసు, టైగ్రిస్ లోయలోని ప్రాచీనమైన సుమేర్‌నే బైబిలో షీనారుగా పేర్కొనటం జరిగింది. ఇది సారవంతమైన భూమి. ఇక్కడ మూడు గుంపులకు చెందినవారు నివసించే వారు. వీరు 1) జాఫిటైట్స్, 2) సెమైట్స్ (వీరు హిబ్రూ, అరబిక్ భాషలకు దగ్గరి భాష మాట్లాడేవారు), 3) సుమేరియన్లు.

క్రీ.పూ. 2500 నాటికే సుమేరియన్ నగర నాగరికత ఎంతో అభివృద్ధి చెందింది. ఈ నగరాల చుట్టూ యిటుకలతో కట్టిన గోడలు కందకం ఉండేవి. వీటి మధ్య నివసించిన మనిషి క్రూర జంతువుల నుండి, శత్రువుల నుండి మొదటి సారిగా భద్రత అనుభవించాడు.

అబ్రాహాము నివసించిన ఉర్ నగరం 150 ఎకరాల స్థలంలో నిర్మించబడింది. అప్పట్లోనే ఈ పట్టణం 24వేల మంది జనాభానే కలిగి ఉండేది. లాగాష్, ఉమ్మా, నిపూర్ అనే ఉర్ సమీప నగరాలు కూడా పెద్దవే. అప్పట్లోనే ఈ ప్రాంతానికి దక్షిణ భారతదేశం నుండి గవ్వలు వచ్చేవి. వీటి వ్యాపారం చాలా విస్తృతంగా ఉండేది. ఇక సింధూనదీ లోయ నుండి మెసపుటోమియాకు పూసలు, తాయెత్తులు, సీళ్ళు దిగుమతి అయ్యేవి.

సుమేరియన్ నాగరికత మెసపొటేమియా అంతటా వ్యాపించడమే కాక క్రీ.పూ. 2500-2370 మధ్యకాలంలో అక్కడ్‌ను ఆక్రమించటంతో క్రేతు, ఈజిప్టులతో కూడా సంబంధాలు ఏర్పడ్డాయి. అక్కడియన్ల నాగరికత సెమెటిక్ జాతులకు చెందినది. మెసపొటేమియాలోని వివిధ నగర రాజ్యాలన్నిటినీ జయించి ఏకం చేసి పరిపాలించిన రాజు సార్గన్.

రాజు సార్గన్ అతని కుమారులు సామ్రాజ్యాన్ని సింధూ శాఖ నుండి మధ్యధరా సముద్రం వరకూ వ్యాపింప చేశారు. సార్గన్ గొప్ప వీరుడు. అతని సామ్రాజ్య పతనానంతరము వేయి సంవత్సరాల తర్వాత కూడా అతని గురించిన వీర గాధలు రచింపబడుతూనే ఉన్నాయి. ఈ కావ్యాల్లో కొన్ని నేటికీ అందుబాటులో ఉన్నాయి. సార్గన్ అనంతరం రాజ్యాధికారంలోకి వచ్చిన సార్గన్ మనుమడు నరామ్‌సిన్ ఫరోను దాటి పోయి తనను తాను భగవంతుడిగా ప్రకటించుకున్నాడు.

బాబిలోనియన్ రాజులైన హమ్మురాబీ నెబుకద్నెజర్, హిట్టైట్ రాజులు ఇలాగే తమని దేవుళ్ళతో పోల్చుకున్నారు. మెసపొటేమియా నగర రాజ్యాలను ఏకచ్ఛత్రాధిపత్యంగా పాలించిన సార్గన్ కొడుకు రిముష్ నినెవే పట్టణంలో అద్భుతమైన దేవాలయాన్ని నిర్మించాడు. దీనికి పటమటి దిశలో సార్గన్ మనుమడు నరామ్‌సిన్ గొప్ప అంతఃపురాన్ని కట్టించాడు.

ఈ సుమేరియన్ నాగరికత రాగియుగం నాటిది. మానవేతిహాసంలో మొదటిది పాతరాతియుగం (క్రీ.పూ. 10,050), రెండవది కొత్తరాతియుగం (క్రీ.పూ. 3,050), మూడవది రాగియుగం (క్రీ.పూ. 2,550-1,150). ఈ రాగి యుగానికి చెందినవాడే బైబిల్ గ్రంథంలో పేర్కొనబడిన అబ్రాహాము. స్పష్టంగా చెప్పాలంటే మెసపొటేమియా మీద సుమేరియన్ల అధికృత తగ్గిపోయి సెమెటిక్ నాగరికతకు చెందిన బాబిలోనియన్ల (కల్దీయుల) ప్రాబల్యం పెరిగిన కాలానికదితీ చెందినవాడే అబ్రాహాము.


## ఎస్.యం.ఎస్. (వాయిస్/టెక్ట్స్) పరిచర్య



**ఎవరైనా ప్రతిరోజు దేవుని వాక్యము (టెక్ట్స్) ఉచితంగా పొందగోరినచో లేదా మీ ప్రియులకు పంపగోరినచో 9908822365 నెంబరును సంప్రదించగలరు.**

ప్రతిరోజు 'హన్నాకృప' పాఠకులకు, శ్రేయోభిలాషులకు, మిత్రులకు దేవుని వాక్యము SMS చేయుటకు సహకారము అందించుచున్న వారందరికి వందనములు. ఈ పరిచర్య ద్వారా ఎంతోమంది ఆత్మీయ మేలులు పొందుచున్నందుకు దేవునికి స్తోత్రములు చెల్లించుచున్నాము.



సాక్ష్యము

# డా॥ యస్. సరోజిని, కడప

సహోదరుడు మైఖేల్ విజయకుమార్‌గారి ప్రేరణతో యెదుకురి సందింటి (వై.యస్.) వారి సాక్ష్యములను హన్నాకృపలో ప్రచురించాలని ఆశించాము. కాని కొంత వరకు మాత్రమే సఫలీకృతులమైన తరువాత నిలిపివేశాము.

హన్నాకృప పత్రిక దాదాపుగా యెదుగురి సందింటి వారందరికి కడప, పులివెందుల, జమ్మలమడక, హైదరాబాదు నకు పంపించబడుతుంది. వ్యక్తిగతంగా నాకు తెలిసిన వారు నలుగురే ఉన్నారు. 2007 ఏప్రిల్ 22న మైఖేల్ బాబును కలవడానికి సహోదరుడు కిరీటితో కలిసి కడప వెళ్ళాను. ఉదయాన్నే నా కుమారుడు హన్నాకృప ఎడిటర్ నతానియేల్ ఆర్. కొడవటికంటి ఫోను చేసి కడపలోని డా॥ సత్యానందరెడ్డి గారి సతీమణి డా॥ సహోజిని గారిని తప్పక చూడండి, ఆమె వద్ద గొప్ప సాక్ష్యము ఉంది అని వారి ఫోన్ నంబరు ఇచ్చాడు.

మైఖేల్ గారింట్లో ఆరాధనకు హాజరైన తర్వాత డా॥ సహోజినిగలిరిని చూడటానికి దీప నర్సింగ్ హోమ్‌కు వెళ్ళాను. హన్నాకృప పత్రికను గురించి కొంచెంసేపు మాట్లాడారు. తర్వాత 'విశ్వాసంలో ఓ మెట్టు' పుస్తకము గురించి మాట్లా డారు. నా రచనలన్నీ తీసుకున్నారు. దీప నర్సింగ్ హోమ్ చాలా పెద్దది. డా॥ సరోజినిగారితో నేను మాట్లాడినంతసేపు ఆమె పలికిన బైబిలు రెఫరెన్సులు నన్ను ఎంతో బలపరచినవి. ఆమె ఎప్పుడూ అవిశ్రాంతంగా పని చేస్తారు. అందువలన వారి సాక్ష్యమును అప్పుడు అడగలేక పోయాను. వృత్తిరీత్యా మెడికల్ టర్మ్స్‌ని ఎంత తేలికగా మాట్లాడుతున్నారో బైబిల్ వచనాలు, రెఫెరెన్సులు అంత అనర్గళంగా మాట్లాడారు. ఆమె ప్రతి ఒక్కరితో ఎంతో దయగా మాట్లాడుతారు. ఎప్పుడు టెన్షనగా ఉండలేదు. ఒంగోలు వచ్చిన తర్వాత కూడా ఆమె పలుకులు నన్ను వెంటాడినవి. వారికి ఫోను చేసి మీ సాక్ష్యము హన్నాకృపకు ఇస్తారా? అని అడిగాను. ఆమె కొంచెం ఆలోచించి ఒప్పుకున్నారు. ఒంగోలు వాసి అయిన దొరైస్వామి గారిని పులివెందులలో చూడటానికి వెళ్ళాను. అక్కడ నుండి కడప వెళ్ళి సహోజినమ్మగారి హాస్పిటల్‌కి వెళ్ళాను.

యెదుగురి సందింటి వెంకటరెడ్డిగారు వై.యస్. రాజశేఖర్ రెడ్డిగారి తాతగారు. ఆయన యేసును తన స్వరక్షకునిగా అంగీకరించినందు వలన తన కులము వారిచే బహుగా శ్రమలు అనుభవించారు. వారి జీవిత చరిత్రను హన్నాకృపలో ప్రచురించియున్నాము. ఆయన బాప్తిస్మము తీసుకున్న తరువాత ఆయన పేరును సత్యానందరెడ్డిగా మార్చుకున్నారు. వారికి అయిదుగురు ఆడపిల్లలు, అయిదుగురు మగపిల్లలు. మగపిల్లలలో కడపటివాడు పురుషోత్తమరెడ్డిగారు. ఆయనకు ముగ్గురు మగపిల్లలు. పెద్దవానికి విలియం లూథర్ సత్యానంద రెడ్డి అని, రెండవ వానికి థామస్ సత్యానందరెడ్డి అని, మూడవ వానికి స్టాన్లీ సత్యానందరెడ్డి అని పేర్లు పెట్టారు.

డా॥ పురుషోత్తమరెడ్డిగారు ఒక ప్రత్యేకమైన వ్యక్తిగా కనిపిస్తారు. అసలు ఆయన జీవితములో ఎవరినైనా ఎప్పుడైనా కోపగించుకున్నాడో లేదో అనిపించేటంత సాధు స్వభావి. దయాదాక్షిణ్యములు, దైవభక్తిగలవాడు. పులివెందులలోనే మెడికల్ ప్రాక్టీస్ చేస్తుండేవారు. పేషంట్సుతో కూడా దేవుని వాక్యము మాట్లాడేవారు. సాయంకాలములలో మీటింగ్స్ జరిపేవారు. ఆయన భార్య ఆయనకు తగిన ఇల్లాలు. అన్ని విషయాల్లో ఆయనను పోలి నడచుకొనేది. వారి సి.యస్.ఐ. చర్చికి సంబంధించినందున రక్షణ అనుభవములోనికి వచ్చిన తర్వాత ముంచడము బాప్తిస్మము తీసుకున్నారు.

తమ పెద్ద కుమారుడైన సత్యానందరెడ్డికి వివాహము చేయ నిశ్చయించినప్పుడు మంచి వధువు కొరకు చూశారు. కట్నం అవసరం లేదు కాని క్రిస్టియన్ అయి వుండటానికి ఇష్టపడాలి అనే షరతుతో వధువును వెదకనారంభించారు. కర్నూలు జిల్లా కోయిలకుంట్ల తాలూకా మాయలూరి గ్రామ వాసి శ్రీ కుద్రపాటి హనుమంతరెడ్డి, శివమ్మగార్లకు ముగ్గురు అమ్మాయిలు, ఒక కుమారుడు సంతానము. వీరు విగ్రహారాధి కులు. పెద్ద కుమార్తె సరోజిని తొమ్మిదో తరగతి వరకు మాయలూరులోనే చదువు సాగించారు. తర్వాత కర్నూలురోని సెయింట్ జోసఫ్ హాస్టల్లో పదవ తరగతి, ఇంటర్ చదివారు. క్లాసులో అత్యుత్తమ శ్రేణిలో మార్కులు వస్తున్నందున మెడిసిన్ చదివించాలని తల్లిదండ్రులు తలచారు. అయితే అందుకు

సరిపడ మార్కులు రానందున బి.యస్సీ ఒక సంవత్సరం చదివి, రెండవ ప్రయత్నంలో మెడిసిన్ సీటు సంపాదించారు.

మెడిసిన్ చదివేటప్పుడు తోటి విద్యార్థులందరిలో ఇద్దరు అమ్మాయిలు సరోజగారిని ఆకర్షించారు. వారిద్దరూ క్రైస్తవులు. హైస్కూలు, కాలేజి చదివేటప్పుడు మంచి మార్కులు రావాలని పూజలు చేసేది. పరీక్షనలలో చాలా టెన్షన్‌గా ఉండేది. అయితే క్రైస్తవ విద్యార్థినులు ఇద్దరూ ఎవరితో కలవరు. పరీక్షలలో కూడా ఉల్లాసంగా ఉంటారు. వారిని సరోజిని కనిపెడుతూ ఉండేది. ఒకరోజు వారిద్దరు సరోజినిని ప్రార్థనకి రమ్మని ఆహ్వానించారు. మిగిలిన వారిని వారు పిలువలేదు. వాళ్ళ పూజలేవో వాళ్ళు చేసుకోకూడదా? నన్ను ఎందుకు పిలవాలి అని వారితో కలవలేదు. సరోజిని గారికి దేవుడు ఒక అవకాశము ఇచ్చాడు. దానిని ఆమె ఉపయోగించుకోలేదు. అయితే యేసయ్య ఆమెను విడువలేదు. డాక్టరు పూర్తి అయిన తర్వాత ఇక వివాహ విషయం ఆలోచనలో పడ్డారు తల్లి దండ్రులు. రెడ్డి కులస్థులైనందున కనీసం ఒక లక్ష రూపాయ లైనా కట్నం ఇవ్వవలసి వుంటుందని భావించారు. తన తర్వాత ఇంక ఇద్దరు చెల్లెళ్ళకి వివాహాలు చేయవలసి వుంది.

సరిగ్గా అదే సమయంలో పులివెందుల డాక్టరు పురుషోత్తమ రెడ్డిగారి సంబంధం వచ్చింది. కట్నం తీసుకోరు, క్రైస్తవ పెళ్ళికిగాను బాప్తిస్మము తీసుకోవలసి వుంటుంది అనే షరతులు. పురుషోత్తమరెడ్డిగారికి ఆ ప్రాంతంలో అంటే జమ్మలమడక, పులివెందులలో చాలామంచి పేరు వుంది. అందరూ ఆయనను 'దేవుడు' అంటారు. మంచి కుటుంబము అని అన్నారు. యేసే కాని, ఎవ్వరైనా కాని మతం తీసుకుంటే నష్టం ఏముంది? మనుష్యులు మంచివారైనప్పుడు ఏ మతమైతేనేమి అనే భావనలో పురుషోత్తమరెడ్డి షరతులకు ఒప్పుకుంది. వివాహం 1984 ఆగష్టు 6న జరిగింది. 1985 డిసెంబరు 6న కుమార్తె దీప జన్మించింది. పులివెందులలో అత్తగారింట్లో కాపురం అత్తగారు తన ప్రేమతో తన తల్లిని మరిపించారు. అత్తగారిల్లు అనే భావన ఎన్నడూ కలుగలేదు. పుట్టింటిని మరిపించే ప్రేమలు వారివి. అత్తగారింట్లో అందరూ సి.యస్.ఐ. చర్చికి వెళ్ళేవారు. అక్కడ వాక్యమునకు ఆకర్షింపబడలేదు. ఇంట్లో ప్రతిరోజూ కుటుంబ ప్రార్థన ఉండేది.

తోడికోడలు రాజేశ్వరి తన వివాహమునకు పూర్వమే యేసుప్రభువును నమ్ముకుంది. ఆమె సరోజినిని ఒక విశ్వాసుల సహవాసమునకు తీసుకొని వెళ్ళింది. అక్కడ వాక్యము ఆమెను ఆకర్షించింది. సరోజిని హృదయం సమాధానంతో నిండింది. పెళ్ళి సమయంలో చిలకరింపు బాప్తిస్మం ఇచ్చారు. కనుక విశ్వాసంలో ప్రవేశించిన తర్వాత ముంచడం బాప్తిస్మం తీసుకుంది.

పోస్ట్‌గ్రాడ్యుయేషన్ చెయ్యాలని పాప దీపను అత్తగారి వద్ద వదిలి బెంగుళూరులో చదువు ప్రారంభించింది. తన భర్త అయిన సత్యానందరెడ్డిగారు అప్పటికే రాయవేలూరు సి.యం.సి.లో పి.జి. చేస్తున్నారు. బెంగుళూరులో చదివేటప్పుడు బ్రదర్ భక్తసింగ్ సహవాసములో చాల ఎదిగారు. ఆత్మీయంగా ఎంత ఎదిగారో శారీరకంగా చాలా వత్తిడికి లోనయ్యారు. తన తోటి వారు ముందుకు వెళ్ళిపోయారు అనే బాధ ఉండేది. పి.జి. పూర్తి చెయ్యలేనేమో అనుకునే వారు. కన్నబిడ్డకు దూరంగా ఉండటం ఒక దిగులు.

లోకల్ వాళ్ళు నాన్‌లోకల్ అనే భావనతో అది గట్టెక్కటానికి లంచం ఇవ్వవలసి ఉంది. అది దేవుని చిత్తము కాదు గదా అనే బాధతో ప్రార్థించటం మొదలుపెట్టింది. లంచం ఇవ్వకుండానే దేవుడు ఆ దారి మూసేసి విజయం ఇచ్చాడు. కడప పట్టణంలో ప్రాక్టీసు ప్రారంభించారు. అప్పుడు చాలా ఖర్చులు కనిపించాయి. చాల డబ్బు అవసరత ఉంది. అందుకుగాను ఎక్కువ కష్టపడటం, సర్టిఫికేట్లు ఇవ్వటం, అబార్షన్లు మొదలగు పనులు చేస్తూ దేవునికి కొంతకాలం దూరమయ్యారు. అయినను కృపగలిగిన ప్రభువు ఎవరితోను హెచ్చరింపబడకుండానే బోధింపబడ కుండానే మరలా ప్రభువుకు ఇష్టమైన రీతిలో హాస్పిటల్ నడిచేటట్లు చేశాడు.

పాపను దేవునిలో పెంచాలని ఆశ. అందులో పూర్తిగా జయము పొందక పోయినా లోకములో పడకుండడా అత్తమామలు నేర్పించిన రీతిలో కుటుంబ ప్రార్థనలో ఖచ్చితంగా ఉంచింది. పాప పెద్దదై మెడిసిన్‌లో చేరి ఇంటికి దూరమైనప్పుడు సరోజినిగారు చాలా వ్యథ చెందారు. పాప దేవునియందు భయభక్తులు గలిగివుంది. వేడి మీదనే సమ్మెట దెబ్బలు తగలాలి అని పాపకు నిత్యం బైబిలు వచనాలు వ్రాసి పంపిస్తూ పాప ఆత్మీయ జీవితం కొరకు నిత్యం ప్రార్థిస్తూ వుండేవారు. సందర్భానుసారంగా బైబిలు కొటేషన్లు వ్రాసి కాని ఫోను ద్వారా కాని అందించేవారు.

# మదర్ తెరీసా



1960వ సంవత్సరంలో ఇంకా ఎన్నో విషయాలకు తెరలేచింది. ఎందరో సిస్టర్స్ మదర్ తెరీసా సేవకు ఆకర్షితులై నోటిసెస్‌గా ఇంగ్లాండు, జర్మనీ, అమెరికా, మాల్టా దేశాల నుండి వచ్చారు. నేషనల్ కౌన్సిల్ ఆఫ్ క్యాథలిక్ ఉమెన్ ఇన్ అమెరికా నుండి లాస్‌వెగాస్‌లో జరిగే సభకు హాజరు కావలసిందిగా మదర్ తెరీసాకు ఆహ్వానం వచ్చింది. అమెరికాలో జరుగుతున్న ఆ సభకు వెళ్ళమంటారా అని ఆర్చ్‌బిషప్‌గారిని మదర్ తెరీసా అడిగారు. తప్పకి ఇద& ఒక మంచి అవకాశం, సభలో పాల్గొని తిరుగు ప్రయాణంలో రోమ్‌లో ఆగి మిషనరీస్ ఆఫ్ ఛారిటీ సంస్థకు పోప్‌గారి ఆమోద ముద్ర దయచేయాలని అర్జీ పెడితే బాగుంటుంది. వారి ఆర్థిక సహాయం లేకుండా సంస్థ ముందుకు వెళుతుందని వారితో విన్నవించమని ఆర్చ్ బిషప్‌గారు చెప్పారు మీరు చేస్తున్న సేవ వివరాల్ని మాత్రము వారితో తెలియజేయమని సలహా ఇచ్చారు.

అక్టోబరు 1960లో మదర్ తెరీసా కలకత్తా నుండి లాస్‌వెగాస్‌కు విమానంలో ప్రయాణమయ్యారు. అక్కడ మూడు వేలమంది నేషనల్ కౌన్సిల్ ఆఫ్ క్యాథలిక్ ఉమెన్ ప్రతినిధులను కలుసుకున్నారు. క్యాథలిక్ రిలీఫ్ సర్వీసెస్ అధినేత బిషప్ ఎడ్వర్డ్ స్వాన్‌స్ట్రోమ్‌గారే తన ఆహ్వానము ఏర్పాటు చేయుటలో ముఖ్యులు. బోస్టన్ బిషప్‌గారైన కార్డినల్ కుషింగ్ మదర్ తెరీసాను లాస్‌వెగాస్‌లో ఆహ్వానం పలికారు. మహాత్మాగాంధిగారిని అమెరికాకు ఆహ్వానం పలుకు తున్నాము అని జోక్ చేశారు. అయినా ఎంతో గౌరవంగా మదర్‌ను ఆహ్వానించారు. లాస్‌వెగాస్ ఎంతో పాపముతో కూడిన ప్రదేశము. ఈ సమావేశానికి వేదిక అయిందని మదర్ ఆశ్చర్యపడలేదు. మిక్కుటముగా తిని త్రాగి భ్రష్టమైన ఆ ప్రదేశానికి క్యాథలిక్ వనితలు రావడమేమిటని మదర్ తెరీసా అనుకోలేదు. పాపుల నుండి తొలగి పోవడానికి యేసుప్రభువు ఈ లోకానికి రాలేదు గదా. పాపులను రక్షించి, నశించిన దానిని వెదకి రక్షించుటకే కదా ఆయన ఈ లోకానికి వచ్చింది. ఆ సభకు హాజరయ్యి వారు వెళ్ళిన తరువాత ఆ ప్రాంతంలో తక్కువ పాపము నమోదు అవుతుందేమో. మదర్ తెరీసా ఆ సభలో మాట్లాడే ముందు లాస్ వెగాస్ ఎడారిలో ధ్యానంలో గడపడానికి వెళ్ళారు. ఆ ఎడారిలో నాగావళి జెముడు ముండ్లను వంచి ఒక కిరీటముగా మలిచారు. ఇదే నా అమెరికా జ్ఞాపిక అని ఆమెను అక్కడకు తీసుకుని వెళ్ళిన వారితో అన్నారు. కలకత్తాలో మదర్ హౌస్‌లో సిలువపై ఉన్న ప్రభువు తలపై ఆ జ్ఞాపికను ఉంచుతానని మదర్ తెరీసా వారితో చెప్పారు.

సభలో మదర్ తెరీసా మాట్లాడే సమయం వచ్చినపుడు అంత పెద్ద సమూహము ముందు మాట్లాడటానికి కొంత వ్యాల పడింది గాని భయపడలేదు. భయపడటమంటే దేవుని యెడల విశ్వాసం కోల్పోవడమే కదా! మదర్ తెరీసా తన కళ్ళు మూసుకొని బొటన వ్రేలితో తన పెదవులపై సిలువ గుర్తు వేసుకుంది. తనను మరుగు పరచి ప్రభువైన క్రీస్తే తన ద్వారా మాట్లాడాలని మనస్ఫూర్తిగా వేడుకుంది. మదర్ ఏ విధమైన నోట్సు తయారు చేసుకోకుండా ఏమి మాట్లాడాలనేది ఎంతో ఆలోచించి అనునయించుకుంది. ఎవరి ముఖం చూడకుండా మాట్లాడుట మొదలు పెట్టినప్పుడు తనలోని వ్యాకులము పోయి నరములు సన్నగిల్లినట్లయింది. మేము మిషనరీస్ ఆఫ్ ఛారిటీ సంస్థ గొప్ప విషయాలను చేపట్టటం లేదుగాని చిన్న విషయాలను గొప్ప ప్రేమతో చేస్తామని చెప్పారు. పేదల గురించి ఎన్నో విషయాలను ముచ్చటించారు. మిషనరీస్ ఆఫ్ ఛారిటీ వారి వీరత్వమును గూర్చి నొక్కి చెప్పారు. భారతదేశంలో తల్లులు సాహసపూరితమైన వారని, వారు ఎంత బలహీనంగా ఉన్నాగాని తమ బిడ్డలను ఎత్తుకుని క్లినిక్‌కి వస్తారని చెప్పారు. మదర్ తెరీసా తన ప్రసంగాన్ని ముగిస్తూ మిషనరీస్ ఆఫ్ ఛారిటీ అను మేము దైవకృతము పైనే ఆధారపడతాముగాని బిక్షమెత్తుకొనము. ఎందుకంటే సర్వ సృష్టికర్త అందరికీ దయచేయువాడు గదా! హిందువుకు, ముస్లీంలకు, క్రైస్తవులకు మేము చెప్పేదేమంటే ఏదైనా ఒక అందమైనది దేవునికి చేయండని.

మదర్ తెరీసా ఉపన్యాసము తరువాత ఒక బల్ల వద్ద కూర్చుని వారి ప్రశ్నలకు సమాధానాలు చెబుతున్నారు. మదర్ తెరీసా సిస్టర్స్ ప్రతిరోజు వెంట తీసుకొని వెళ్ళే సాధారణ గుడ్డ సంచిలాంటిది మాత్రమే ఆమె వద్ద ఉంది. చాలామంది

సభకు విచ్చేసిన మహిళలు తమ విందును కాదనుకుని ఆ డబ్బుతో దేవునికి కొంత అందమైనది చేయాలని నిర్ణయించుకున్నారు. వారి వినోదానికి పెట్టుకున్న డబ్బును మదర్ తెరీసాకు, ఆమె సేవ చేస్తున్న పేదలకు కానుకగా ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. వారు వచ్చిన డాలర్లు మదర్ తెరీసా సంచిలో సరిపోక చాలా సంచులు ఏర్పరచుకోవలసి వచ్చింది. కొన్ని వేల డాలర్లు మదర్ తెరీసాకు మనస్ఫూర్తిగా ఇచ్చారు ఇదే సృష్టికర్త ప్రేరణ.

మదర్ తెరీసా అమెరికాలో చాలాచోట్ల ఆగి ఆయా ప్రజల్ని కలుసుకున్నారు దక్షిణ కలకత్తా కిర్దాపూడ్‌లోని తల్లీ పిల్లల క్లినిక్‌ను పోషిస్తున్న కాథలిక్ మహిళలను కలవడానికతే ఇల్లినాయిస్‌లో ఆగారు. 1959వ సంవత్సరం అలాంటి నాలుగు క్లినిక్స్‌లో డెబ్బైనాలుగు వేలమంది భారతీయ తల్లులు, బిడ్డల్ని చికిత్స చేసినట్లు వారికి తెలియజేశారు. అక్కడ నుండి చికాగో, వాషింగ్‌టన్ డి.సిలలో ఆగారు. న్యూయార్కు నగరంలో ప్రముఖ టెలివిజన్ వ్యాఖ్యానకర్త బిషప్ ఫుల్టన్‌షీన్‌గారిని కలిశారు. ఆయన ఒక గొప్ప విద్యావంతుడు మరియు అధిక ఆప్యాయత కలిగిన వాడు. క్యాథలిక్ రిలీఫ్ సర్వీసెస్ అధినేత బిషప్ ఎడ్వర్డ్ స్వాన్‌స్ట్రోమ్‌గారిని కలిశారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ డైరెక్టర్‌గారైన మార్కొలినో కాండూగారిని కూడా కలిశారు. కనెక్టికట్ రాష్ట్రంలో ఉంటున్న భారతీయ కుటుంబంలో లుకేమియా వ్యాధితో చనిపోతున్న ఒక బిడ్డను సందర్శించారు. ఆ బిడ్డ తల్లిదండ్రులకు ఎంతగానో ఊరట పరచి ప్రభువు ప్రేమను మీరు తిరిగివ్వాలి. ప్రభువు మీ కనుగ్రహించిన ఈ శిలువ ద్వారా ఆయన ప్రేమను స్వీకరించమని వారికి బోధించారు. శిలువలో ప్రేమ ఉన్నదని గ్రహించుట ఎంతో విలువైనది. ప్రభువు ప్రేమను మన కష్టాలలో గుర్తెరిగి, సణుగుకొనక ప్రభువును స్తుతిస్తూ ఆ సిలువను మోయడం ధన్యకరము. అమెరికా దేశమంతట గొప్ప ఐశ్వర్యము, విస్తారమైన ధాన్యము పండించే పొలాలను మదర్ తెరీసా చూశారు. అయినాగాని, న్యూయార్కు వీధులలో కొందరు నిర్భాగ్యుల్ని, కొందరు పేదవారిని, కొందరు రోగుల్ని, కొందరు త్రాగుబోతుల్ని చూసినప్పుడు ఈ అమెరికా ఐశ్వర్యమంతా వీరి సమస్యల్ని తీర్చలేక పోయిందిగదా అని ఆలోచించారు.

మదర్ తెరీసా న్యూయార్కు నుండి లండనుకు విమానంలో ప్రయాణమయ్యారు. లండన్‌లో ఎందరో ప్రముఖుల్ని కలుసుకున్నారు. వారిలో భారత రాయబారి, ఆన్‌బ్లాయికీ అనే మదర్ తెరీసా స్నేహితుడు ఇంకా ఎందరో రిలీఫ్ ఏజన్సీలతో సంబంధమున్న శక్తివంతమైన వ్యక్తులున్నారు. మదర్ తెరీసా పర్యటన ఆర్చ్ బిషప్‌గారు చెప్పినట్లు దజనుల కొలది పరిచయాలతో ముందు ముందు భారతదేశ పేద ప్రజలకు సహాయము కలుగుటకు దారి ఏర్పడింది. 1960 సెప్టెంబరు మధ్యలో మదర్ తెరీసా రోమ్ చేరారు. రోము నగరమంటే భూమిపై కొండ శిఖరమన్నట్లే అని మదర్ భావించారు. మొట్టమొదటిగా తన అన్న లాజరును కలుసుకున్నారు. గత ముప్పై సంవత్సరాలుగా లాజరును చూడకుండా ఉందంటే ఎలాగు సాధ్యమైంది. ఇప్పుడు లాజరుకు 53 సంవత్సరాల వయసు. పాలెర్మో అనే పట్టణంలో భార్య మారియా, పది సంవత్సరాల కుమార్తె ఆగిలతో నివశిస్తున్నాడు. లాజరు ఇన్ని సంవత్సరాల తరువాత కూడా సన్నగా పొడవుగా, మిలటరీ నిఠారుగా ఉన్నారు. మదర్ తెరీసా లాజరును చూసి, ఓ లాజర్ అని పలకరించారు. గొన్‌షా! కాదు కాదు నిన్నిపుడు మదర్ తెరీసా అని పిలవాలి అని లాజర్ నవ్వారు. చాలా విషయాలు మాట్లాడుకున్నారు. వారి తల్లి, అక్క అగాతా విషయం మాట్లాడుకుని విచారపడ్డారు. ఆల్బేనియా దేశము ఇప్పుడు ప్రపంచంలో అతి కఠినమైన, బాగా వెనుకబడిన కమ్యూనిస్టు దేశము. పశ్చిమాన డెమాక్రాటిక్ దేశాలతో సంబంధాల్ని తిరస్కరించింది. అల్బేనీయా నిరంకుశాధికారి హోన్‌హా లాజరుతో పాటే టిరానాలో మిలటరీ కేడెట్‌గా ఉన్నాడు. హోన్‌హాతో లాజరుకున్న పరిచయము ఏ మంచీ చేయలేదు. తన తల్లి అక్కలతో ఉత్తరాలతో తప్ప వారితో కలసి సంతోషించే భాగ్యం లేకుండా పోయింది. మదర్ తెరీసా కూడా తన పద్దెనిమిది సంవత్సరాల వయసులో ఇల్లు విడిచినపుడు చూసిన తన తల్లి, అక్కను 32 సంవత్సరాలలో ఎప్పుడు కలవలేదు, చూడలేదు. మదర్ తెరీసా తన అన్న లాజర్ కుటుంబంలో కలిసి ఆనందించడానికి ప్రభువు కల్పించిన అవకాశానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

పెద్ద కథ

# విశ్వాసంలో ఓ మెట్టు

**45**

విశ్వాసం అనేది తరచుగా ప్రయోగానికి వినియోగించ బడాలి. విశ్వాసి జీవితంలో ఈ ప్రయోగమును ఆహ్వానిస్తే తరచుగా ప్రయోగానికి గురైతే, విశ్వాస పరీక్షలలో జయము పొందే కొలది మనసు గట్టిపడుతుంది.

పాతిక రూపాయలు ఇచ్చి కోర్టు తీర్పు ఏమిటో తెలుసుకుంటే విశ్వాస పరీక్షలో ఓడిపోయినట్టే గదా! జడ్జిమెంటుకు సామ్యేలును లోపలికి పంపించారు. బోనులో నిలబడి మనసులో ప్రార్థన చేసుకుంటున్నాడు సామ్యేలు. అయిదు నిమిషాలులలో తను ఇంటికి వెళ్తాడో, జైలుకి వెళ్తాడో తెలియదు.

పోయిన వాయిదాకి హాజరైనప్పుడు జడ్జిగారి దగ్గరలో బెంచి క్లర్కు పని అంతా గమనించాడు. ఏదైనా కేసు కొట్టి వేస్తే ముద్దాయి కోర్టులో బోనులోనికి రాగాని నీ కేసు కొట్టివేశారు వెళ్ళు అని బెంచి క్లర్కు వెంటనే చెప్పటం. ఏదైనా కేసు శిక్ష పడితే తన చేతిలోని ఫైలులోని కాగితాలన్నీ అటు ఇటు పరిశీలించి శిక్ష చెప్తుంటాడు.

ఇప్పుడు తను బోనులోనికి రాగానే బెంచి క్లర్కు సామ్యేలు ఫైలును మొత్తం అటు ఇటు& పరీక్ష చేసి చూడసాగాడు. కాని 'హి ఫౌండ్ నాట్ గిల్టీ' అని చెప్పి సామ్యేలు వైపు చూసి 'మీరు వెళ్ళండి అన్నట్లుగా తల ఆడించాడు. సామ్యేలుకు తెలియకుండానే కోర్టు గది నుండి బయటకు వచ్చాడు. మరలా లాయరును ఎన్నడూ కలవలేదు.

తనేమైనా భక్తిగలవాడా? మంచి క్రైస్తవుడా? లేక దేవునికి సాక్షిగా జీవిస్తున్నాడా? ఎందుకు దేవుడు తన పక్షమున న్యాయము తీర్చాడు. ఒక్క అబద్ధమైనా పలుక కుండా నిలబడింది, దేవుడు న్యాయాధిపతి అని నిలిచింది, నమ్మింది, పూర్వము దేవునితో అతనికి ఉన్న సహవాసమే. నేడు విశ్వాసంతో ఒక అబద్ధం కూడా చెప్పకుండా నిలచినందుకు అంతేకాక అబద్దం ఆడటమంటే కేసు గెలవటానికి తన జ్ఞానమును నమ్ముకోవడం. అయితే అబద్ధం ఆడనివాడు దేవుని మీద పూర్తిగా నమ్మకం కలిగిన వాడన్నమాట. ఏ అబద్ధము అయినా తాత్కాలికమే కాని, ఆ అబద్ధం, అది చెప్పిన వానికి అవమానము లేకుండా మాసిపోదు. ప్రకటన గ్రంధము ఇరవైఒకటవ అధ్యాయం ఎనిమిదవ వచనంలో అబద్ధికులందరును అగ్ని గంధకముతో మండు గుండములో పాలు పొందుదురు. ఇది రెండవ మరణము.

1994లో హైదరాబాద్ వెళ్ళి ఆచార్య ఆరార్కేమూర్తి గారిని కలుసుకొని ఒంగోలులో మహాసభలకు ప్రధాన వాక్యోపదేశము చేయవలసినదిగా కోరాడు. ఆ సభలు ప్రారంభమైనప్పుడు గుంటూరు పట్టణానికి విచ్చేసిన ఆచార్య మూర్తిగారిని ఒంగోలు తీసుకొని రావడానికి గుంటూరు వెళ్ళి ప్రయాణంలో 'మడిమెను పట్టుకొనినవాడు' పుస్తకం యొక్క వ్రాతప్రతిని ఆయనకు ఇచ్చి ఒకసారి ఇది చదివి మీ అభిప్రాయము చెప్పండి అని ఆయనకు ఆ ప్రతిని ఇచ్చాడు సామ్యేలు. గుంటూరు నుండి ఒంగోలునకు ప్రయాణం చేసిన రెండుగంటల వ్యవధిలో సామ్యేలు మూర్తిగారికి చాల చేరువ అయ్యాడు.

1994లో సామ్యేలు రెండవ కుమారుడు ఒంగోలులో 'లా' చదువుతున్నాడు. ఒకరోజు మధ్యాహ్నం 'లా' కాలేజీలో లెక్చరర్‌గా పనిచేస్తున్న శివకుమార్ అనే యవనస్తుడు సామ్యేలు దగ్గర కొన్ని కాగితాలు టైపు చేయించుకోవడానికి వచ్చాడు. ఆయన సామ్యేలు విషయం మంచిచెడ్డలు మాట్లాడిన తర్వాత 'మీరెందుకు హైదరాబాద్‌లో గవర్నమెంటు ట్రిబ్యునల్ కోర్టుకు మీ కేసు తీసుకెళ్ళలేదు?' అని అడిగాడు. అప్పుడు సామ్యేలు దగ్గర వున్న ఉద్యోగానికి సంబంధించిన కాగితాలు అడిగాడు. సామ్యేలు తన దగ్గరున్న కాగితాలన్నీ శివకుమార్ లాయర్‌గారికి ఇచ్చాడు. ఆయన అవన్నీ క్షుణ్ణంగా పరిశీలించి 'మీ దగ్గరున్న కాగితాలు చాలా విలువైనవి. మిమ్ములను ఉద్యోగ విరమణ చేయించి మీకు పెన్షన్ ఇవ్వవలసిన బాధ్యత ప్రభుతానికి ఉంది. నాతో రండి హైదరాబాద్‌లో ట్రిబ్యునల్‌లో కేసు వేద్దాము' అన్నాడు.

'అయ్యా, మేము దైవ సేవ చేసుకునే వారము, కోర్టుకు

వెళ్ళకూడదు' అన్నాడు సామ్యేలు. 'ఇది కోర్టుకు వెళ్ళటం కాదండి న్యాయం చెయ్యమని అడగటం. అదీకాక మీరు ట్రిబ్యునల్‌కి వెళ్ళకపోతే మీరే దోషులని, మిమ్మలను గవర్నమెంటు వారు అనవచ్చును' అన్నాడు. లాయర్ శివకుమార్‌గారితో కలసి హైదరాబాద్ వెళ్ళాడు సామ్యేలు. అక్కడ సురేష్‌కుమార్ అనే లాయర్ వద్దకు తీసుకొని వెళ్ళాడు. ఆయన కాగితాలన్నీ పరీక్షించి 'చాలామంచిది, మీరు ఒక్క కాగితం కూడా పోగొట్టకుండా భద్రపరిచారు. ఈ కేసు త్వరలోనే ముగుస్తుంది. మీకు పెన్షన్ వస్తుంది' అన్నాడు సురేష్‌కుమార్.

'మీకు ఫీజు ఎంత ఇవ్వాలి సార్' అన్నాడు సామ్యేలు. 'ఫీజు విషయం చివరిలో చూద్దాము' అన్నాడు లాయర్. 'నా దగ్గర ప్రస్తుతం వెయ్యి రూపాయలు ఉన్నాయి తీసుకోండి' అన్నాడు సామ్యేలు. 'మీరేం పని చేస్తారు?' అని అడిగాడు లాయర్. 'దేవుని సేవ' అని చెప్పాడు సామ్యేలు. 'అయితే మీ దగ్గర డబ్బులు ఎందుకులేండి' అని అయిదు వందలు మరలా సామ్యేలుకు ఇచ్చాడు. ఒంగోలు వచ్చిన తర్వాత నెలలు, సంవత్సరాలు గడచిపోతున్నాయి. సామ్యేలు హైదరాబాద్‌లోని లాయర్‌కి ఫోన్ చేసినప్పుడల్లా ఈ నెలలో అయిపోతుంది అంటుండేవాడు లాయర్.

ఆరార్కేగారి సభలు జరిగించి ముగించిన తర్వాత ఒంగోలులో క్రైస్తవ పుస్తకశాల ఒకటి ప్రారంభించాలన్న తలంపు కలిగింది. పుస్తకాలు ఎవరైనా అప్పు ఇస్తారేమోనని ఆలోచించసాగాడు సామ్యేలు. 1965లో ఒంగోలులో ముఖ్య వ్యాపారకూడలిలో క్రిస్టియన్ బుక్‌షాపును సామ్యేలు ప్రారంభించినప్పుడు కరీంనగర్ నుండి గ్లాడ్‌టైడింగ్స్ ద్వారా ఆంధ్రా అంతట క్రైస్తవ పుస్తకాల షాపులు కొనసాగిస్తున్న బెంజిమన్ కృపానిధిగారు సామ్యేలుకు చాల పుస్తకాలు అప్పుగా ఇచ్చారు. ఆయనను ఇరవై సంవత్సరాల క్రితం చూశడా. ఇప్పుడు ఆయన ఎక్కడ ఉన్నారో తెలియదు. చాలమందిని విచారించినా సరైన అడ్రసు చెప్పలేదు. కాని మద్రాసులో నివశిస్తున్న అద్దంకి చార్లెస్‌వెస్లి కృపానిధిగారు గుంటూరు, కన్నావారితోటలో నివశిస్తున్నారని చెప్పాడు. అక్టోబరు నెలలో గుంటూరు వెళ్తే కృపానిధిగారి పెద్ద కుమారుని వివాహం మచిలీపట్నంలో జరుగుతుంది. అందువలన తర్వాత రమ్మన్నారు.

ఒక నెల ఆగి గుంటూరు వెళ్ళాడు సామ్యేలు. కృపానిధిగారు ఇప్పుడు ఒంటరి కాదు. ఆయన పెద్ద ఆఫీసు కలిగియున్నాడు. సాదరంగా సామ్యేలును స్వీకరించాడు. ఇప్పుడు షాపులు అదంతా పోయింది. రెవ. స్కాట్‌గారు మద్రాసులో ఇండియా బైబిల్ లిటరేచర్ నడిపిస్తున్నారు. బైబిల్సు కావాలంటే ఇస్తాను అన్నారు. ఆయనతో మాట్లాడుతూ వారి సంస్థ వారి మాసపత్రిక హార్వెస్టు పేజీలు తిరగేస్తుంటే పెద్దల విద్యకి సంబంధించిన పేజీని చూసి 'ఇదేంటి?' అని అడిగాడు సామ్యేలు.

'అది స్కాట్ భార్య నడిపిస్తున్న వయోజన విద్య కార్యక్రమము' అన్నాడు. చాలాకాలం తర్వాత ప్రారంభమైన కృపానిధిగారి సహవాసంతో సామ్యేలు సంతోషించాడు. ఎందుకంటే ఆన్‌సైట్ స్కూల్ ఆఫ్ ఇవాంజలిజమ్ ఒంగోలులో ప్రారంభించుటకు చేయవలసిన కార్యక్రమమంతా రెవ.పాల్ గారి ద్వారా చేపించాడు. అందుకు కావలసిన ఫీజు చెల్లించి అప్లికేషన్ ఫారాలు తీసుకొని ఒంగోలు వచ్చాడు సామ్యేలు.

తర్వాత లిటరసీ ఇండియా ట్రస్ట్ ఒంగోలులో ప్రారంభించుటకు అప్లికేషన్ ఫారాల కొరకు కావలసిన డబ్బు మద్రాసుకు మనియార్డరు చేశాడు. ఇప్పుడు క్రైస్తవ పుస్తకశాల ప్రారంభమైంది. దానికి పెట్టుబడి, పోషణ అంతా సామ్యేలు తమ్ముడు జోసఫ్ చూస్తున్నాడు.

మద్రాసు 'లిట్' నుండి వయోజన విద్యకు సంబంధించిన కాగితాలు వచ్చాయి. అవి పూర్తి చేసి పంపించిన తర్వాత ఇంటర్వ్యూకి మద్రాసు ఐ.బి.యల్‌కి వెళ్ళాడు. దాని అధినేత వ్యవస్థాపకుడు డా॥ స్కాట్‌గారు 1966 నుండి ఒంగోలు మిషన్ హాస్పిటల్‌కు బర్సార్‌గా పది సంవత్సరాలు ఒంగోలులో నివాసం చేశాడు. ఆయన సామ్యేలు కలసి సామ్యేలు కారులో చాలా ప్రదేశాలు, ఊర్లు తిరగారు. మంచి స్నేహితులుగా ఉండేవారు. ఇప్పుడు ఆయన ఆఫీసులో వందమంది పని చేస్తున్నారు. భారత దేశమంతా ఆయన పరిచర్య ఉంది. ఆయన దగ్గర అనేక ప్రాజెక్టులు ఉన్నాయి. వాటిలో ఏ ఒక్క ప్రాజెక్టు సంపాదించినా డబ్బుకు కొదవ ఉండదు. ఆయన ఆఫీసు ముందు ఆయనతో ఇంటర్వ్యూ కొరకు ఎప్పుడు పదిమందైనా వేచి ఉండేవారు.

క్విజ్

# జూన్ నెల ప్రశ్న? 55

పాఠకులను వాక్యపు జ్ఞానంలో పెంచటమే ఈ శీర్షిక ఉద్దేశ్యం.

**1. యెరూషలేము దేవాలయమును సొలొమోను మహారాజు కట్టించెను. కాని అందుంచబడిన యుద్ధ సామాగ్రి డాళ్ళను, బళ్ళెములను ఉంచినదెవరు?**

**2. సొలొమోను దావీదు నగరును కట్టించుటకు ఎన్ని సంవత్సరములు పట్టినది?**

**(2వ దినవృత్తాంతముల గ్రంథము ఆధారముగా జవాబులు ప్రయత్నించండి)**

**మే నెల ప్రశ్నలకు జవాబులు :**

**జవాబు:**

1. బైబిల్లో దావీదునకు భార్యగా పిలువబడినది ఎగ్లా 2సమూయేలు 3:5
2. సమూయేలు లేవీ గోత్రికుడు
3. ఇశ్రాయేలీయులలో సముయోచిత జ్ఞానము కలిగియున్నవారు ఇశ్శాఖారు గోత్రము. 1దిన. [illegible]

**జవాబులు వ్రాసిన వారు :**

**శ్రీమతి బత్తుల ఆనీమేరి, హైదరాబాదు**
**శ్రీమతి సంపూర్ణ సాల్మన్‌రాజు, నర్సరావుపేట**
**శ్రీమతి గుత్తికొండ అన్నమ్మ దానియేలు, నర్సరావుపేట**

**ఈ నెల పోషకులు :**

| | | |
|---|---|---|
| శ్రీ కృపారావు | అమెరికా | 2000 |
| డా॥ పి. హుస్సేనయ్య | బెస్తవారిపేట | 1000 |
| బిషప్ డా॥యం.ఎస్.శాంతవర్ధన్ | గుంటూరు | 1000 |
| డా॥ మణిబాబు, స్నేహ | ఒంగోలు | 1000 |
| డా॥ ప్రభావతి | దర్శి | 1000 |
| శ్రీ యం. కుమార్ | బాపట్ల | 500 |
| డా॥ ఉష సతీష్‌కుమార్ | కావలి | 500 |
| రెవ. డా॥ కరుణాకర్ త్యాగరాజు | కావలి | 500 |
| రెవ. డా॥ కంచర్ల ప్రభుదాస్ | కావలి | 500 |
| శ్రీమతి జయమ్మ | కావలి | 500 |
| శ్రీమతి కృపమ్మ | గుంటూరు | 500 |
| శ్రీమతి విజయకుమారి | ఒంగోలు | 500 |
| శ్రీ జయచంద్ర | ఒంగోలు | 500 |
| శ్రీ పి. సామ్యేలు | కందుకూరు | 500 |
| శ్రీ ఆనందం జంగాల | | 200 |
| శ్రీ టి. సుధాకర్ | చీరాల | 150 |



# ఇది పరిశుద్ధాత్మయేనా లేక కర్ణపిశాచా? 6

**(బైబిలు ఉపదేశిని - బైబిల్ కౌన్సిలింగ్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా)**

**2. ఆత్మల లోకంలో 'మాధ్యమములు' చేసే పని యేమిటి?**

ఆత్మల లోకంలో మధ్యవర్తి ఇరువురి మధ్య వ్యవహరించు వాడు. ఈ మాధ్యమాలు, మనలను సమస్త చెడుకూ, దేవ దూషణకూ అధిపతి అయిన సాతాను వద్దకు నడిపిస్తాయి. 'మాధ్యమాలు' అనే పదం మధ్యవర్తి అనే పదంతో ఎలా కలిసిపోయిందో గమనించండి. కాబట్టి, మధ్యవర్తిగా యేసు మనలను దేవునితో కలిపినట్టే ఈ మాధ్యమములు మనల్ని సాతానుతో కలుపుతాయి. విగ్రహారాధన గుడిలో ప్రజలు తమను ఆ దేవతతో కలుపుటకు, శక్తి పొందుటకు ఆ దేవుని నామం ఉచ్చరిస్తారు. ఈ సంగతి మనస్సులో ఉంచుకోండి.

**3. అట్లయితే, మధురలోని ఆరాధన క్రమంలో 'ఆత్మయందు వధిస్తు'న్నది ఏ మాధ్యమాలు?**

'మరియు కర్ణపిశాచిగల వారితోను సోదెగాండ్రతోను వ్యభిచరించుటకు వారి తట్టు తిరుగువాడెవడో నేను వానికి విరోధినై ప్రజలలో నుండి వాని కొట్టివేతును. కావున మిమ్మును మీరు పరిశుద్ధపరచుకొని పరిశుద్ధులై యుండుడి; నేను మీ దేవుడనైన యెహోవాను, మీరు నా కట్టడలను ఆచరించి వాటిని అనుసరింపవలెను, నేను మిమ్ము పరిశుద్ధ పరచు యెహోవాను' లేవీయ. 20:6-8.

దేవుడు ఎందుకింత బాధ్యతతో నొక్కి చెప్పాడో మీరు గమనించండి.

**4. 'ఆత్మయందు వధించు' ప్రక్రియను పాటించు చోట నిజమైన పశ్చాత్తాపం మీకు కనబడుతున్నదా?**

ఈ ఉద్యమం ఈ విధంగా ఎవరూ వర్ణించరని అనుకుంటాను. నేను చాలా సంఘాలు దర్శించాను. అనేకమందితో కలిసి పనిచేశాను. అయితే జీవితాన్ని మార్చుకునే విషయంలో పెద్దగా ఆసక్తి కనబడలేదు. దానికి బదులు ధనంలోను, అధికారంలోను ఆసక్తి కనబడుతుంది.

**5. ఆత్మయందు మొరుగుట, నవ్వుట యేమిటి?**

ఆరాధన పేరుతో ఈలాంటి సంగతులు కూడా జరిగి పోతున్నాయి. ఆరాధన జరుగుతున్న క్రమంలో కుక్కవలె ఏ ఆత్మ మొరుగుతుంది?

స్తుతి ఆరాధనలో ఏ ఆత్మ నవ్వుతుంది? ఒక బోధకుడు నరకం యొక్క భయంకరత్వాన్ని గూర్చి ఉపదేశిస్తూ ఉండగా 'ఆత్మలో నవ్వడం' ఒక అంటువ్యాధి లాగ అకస్మాత్తుగా విజృంభించింది. నరకాన్ని చూచి నవ్వేది ఏ ఆత్మ? గొప్ప ఉజ్జీవ సభలకాలంలో నాయకులు నరకం యొక్క భయంకరత్వాన్ని గురించి చెప్పారు, మరి అప్పుడు అది కన్నీళ్ళు తెప్పించింది, దుఃఖం కలిగించింది. నవ్వు కాదు ఆలయాల్లో 'క్రింద పడిపోతూ ఉన్న' ఈ ప్రజలను చూచి కొందరు గొప్ప ఉజ్జీవం అన్నారు. ఇది నకిలీ ఉజ్జవం!

నేను మీతో బహిరంగంగా చెబుతున్న దానికి సంబంధించిన సత్యాన్ని నాకు బోధించడానికి సహాయపడే నా జీవితంలోని వివిధములైన పలు సంఘటనలను దేవుడు వినియోగించుకున్నాడు. ఈ సంగతులను మీరు మరింత స్పష్టంగా గ్రహించడానికి దోహదపడునట్లు ఒక సంఘటనను మీకు చెబుతాను.

**ఒక 'కర్ణ పిశాచి' నేను తన శిష్యుని పట్టుకొని వేలాడుటకు నన్ను ఆపడానికి ప్రయత్నించాడు**

యువతకు ఏర్పాటు చేసిన మిషనరీ సమావేశంలో నేను బోధిస్తున్నాను. దాదాపు 200 మంది యౌవనస్తులు సమావేశమయ్యారు. నేను, ప్రేమకూ కామానికి మధ్య బేధాన్ని గూర్చి, మరియు, మానుకోవలసిన అవసరమున్న కొన్ని నిర్దిష్టమైన కామపూరిత చెడు అలవాట్లను గూర్చి బోధిస్తున్నాను. మిషనరీలు పవిత్ర జవితం జీవిచడం నేటి గొప్ప అవసరత అని ఉపదేశిస్తున్నాను.

ఈ సంగతులలోని సత్యమంతా సరిగ్గా వారి మనస్సుల్లో స్థిరపడుతూ ఉన్న సమయంలో అంతటా నిశ్శబ్దం ఆవహించింది. చీమ చిటుక్కుమంటే వినబడుతుంది. ఏవో కొన్ని పాపపుటలవాట్లలో చిక్కుకున్న యువత సిగ్గుతో నేల చూపులు చూస్తున్నారు. మేము ప్రార్థించటం ప్రారంభించాం.

అప్పుడు, యిది సరిగ్గా మా ప్రార్ధన మధ్యలో జరిగింది. అకస్మాత్తుగా ఒక యువకుడు, గొంతు చించుకొని బిగ్గరగా కీచుమంటూ అరుస్తూ ముందుకు దూకి గంతులు వేశాడు.

ఎంతకాలం?

# ఆ అమ్మాయి కళ్ళముందే...!

(డా॥ పి. సతీష్‌కుమార్, కల్వరి టెంపుల్, హైదరాబాద్‌వారి రచన)

వేయి కళ్ళతో ఎదురు చూసిన ఎంసెట్ రిజల్ట్స్ రానే వచ్చాయి. తన కళ్ళు ఫలితాల కొరకు ఆత్రుతతో వెదికాయి. అంతే! ఒక్కసారిగా ఎగిరి గంతులేశాడు ప్రవీణ్. తనకు మెడిసిన్ ర్యాంక్ వచ్చింది. తన ఆనందానికి అవధులు లేవు. కనిపించిన ప్రతి ఒక్కరితో తన సంతోషాన్ని పంచుకున్నాడు. పరుగు పరుగున ఇంటికి వెళ్ళాడు. అమ్మా! నాకు మెడిసిన్‌లో ర్యాంకు వచ్చిందని రొప్పుతూ ఆనందాన్ని పట్టలేక చెప్పాడు. తల్లి ఎంతో సంతోషించింది. వెంటనే కళ్ళు మూసుకొని దేవునికి స్తుతి చెల్లించింది. ఆ రెండు నిమిషాలు కళ్ళు మూసుకోవడం ఎంతో కష్టమైంది ప్రవీణ్‌కి. తెలిసిన వారికి, ప్రక్కింటి వారికి స్వీట్స్ పంచిపెట్టాడు.

కుటుంబంతో కలిసి ఆదివారం చర్చీకి వెళ్ళాడు. కానీ తన మనసంతా తాను పొందిన ర్యాంక్ మీదే. పాస్టర్‌గారి వాక్యము ఒక్క ముక్క కూడా వినలేదు. ప్రార్ధన అయిన తరువాత అనేకమంది కంగ్రాట్స్ చెబుతుంటే ఎంతో పులకరించిపోయాడు కానీ, ఇల్లు అలకగానే పండుగ కాదు గదా! కాలేజీలో చేరాలి, ఐదు సంవత్సరాలు గట్టెక్కాలి. ఈ లోపు యవ్వనకాలంలో వచ్చే శోధనలు తట్టుకోవాలి. తర్వాత పి.జి. చేయాలి. ముందుంది ముసళ్ళ పండుగనే విషయం పూర్తిగా మర్చిపోయి ఇప్పుడే డాక్టర్ని అయిపోయాననుకొని సంబరంలో మునిగిపోయాడు ప్రవీణ్.

కుమారుడు తమను విడిచి దూరంగా వెళ్ళి ఒంటరిగా ఎలా ఉంటాడు? అన్న ఆలోచన తల్లిదండ్రులను ఎంతగానో కృంగదీసింది. ప్రవీణ్ మాత్రం ఆకాశంలో ఎగిరే గాలిపటం లాగా ఊహల ఊయలలు ఊగుతూ కాలేజీకి ప్రయాణ మయ్యాడు. తల్లి కన్నీటితో నువ్వు బాగా చదువుకొని దేవునికి మహిమ తీసుకురావాలి. తప్పకి బైబిల్ చదువుకోవాలి, ప్రతిరోజూ ప్రార్ధన చేసుకుంటూ దేవునికి ఇష్టంగా జీవించాలని చెబుతున్నా ఆ మాటలు కనీసం వినిపించలేదు ప్రవీణ్‌కి.

కాలేజీ వాతావరణం క్రొత్తలిగ ఉన్నప్పటికీ ముందుగానే కావలసినన్ని కలలు కన్నాడు. కాబట్టి ఇక కన్న కలలలను అనుభవించడమే తరువాయి. బుద్ధిగా చదువుకొనేవారు ఎందుకో ప్రవీణ్‌కు గిట్టలేదు. తనకు దొరికిన వారంతా రికమెండేషన్ ద్వారా, లంచాల ద్వారా సీటు సంపాదించిన వారే. వారితో కలిసి తరగడం, సినిమాలకు వెళ్ళడం. ఇంతకాలం కష్టపడి చదివాం, సీటు సంపాదించాం, కొంతకాలం ఎంజాయ్ చేస్తే తప్పేముంది అని తనలో తాను అనుకున్నాడు. అలాగే ఒక అమ్మాయితో పరిచయం ఏర్పడింది. అది కాస్త ముదిరి పాకాన పడింది. ప్రవీణ్ బైక్ మీద తిరుగుతూ, చక్కగా తన అవసరాల కొరకు ప్రవీణ్‌ను వాడుకోవడం మొదలుపెట్టింది. అలా రెండు సంవత్సరాలు గడిచాయి.

ఆ రోజు తనకు వచ్చిన ఉత్తరం చదివాడు. అది అమ్మ వ్రాసిన ఉత్తరం. తల్లి ఎంతో వేదనతో కుమారుని బ్రతిమి లాడుతూ... 'అయ్యా! నీకు మెడిసిన్‌లో సీటు రావడం దేవుని కృప. దయచేసి దేవున్ని మరిచిపోవద్దు'. ఆ ఉత్తరం చదివిన వెంటనే, హలో! ప్రవీణ్ బాగున్నావా? ఖాళీగా ఉన్నావా? నాతో రా! అని సంతోష్ అన్నాడు. ఎక్కడికి? మా చర్చిలో సువార్త కూడికలు జరుగుతున్నాయి. ఇది ఆఖరి రోజు. చాలా మంచి స్పీకర్, రా! వెళ్దాం! అంటే బయలుదేరారు.

చర్చి పూర్తిగా నిండిపోయింది. చివరన మిగిలిన కుర్చీల్లో కూర్చున్నారు ఇద్దరు. వర్తమానము వింటుంటే ప్రవీణ్‌కు భయం వేసింది. దేవుడు తనతోనే మాట్లాడు తున్నట్లు అనిపించింది. ఒళ్ళు జలదరించింది. తాను చేసిన పాపాలన్నీ కళ్ళముందు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఎంతో భక్తిపరులైన తల్లిదండ్రులకు పుట్టిన నేను ఈ విధంగా జీవించడం, జీవితాన్ని నాశనం చేసుకొని దేవునికి దూరం కావడం! నో! నా జీవితాన్ని మార్చుకోవాలి అని తనలో తాను అనుకుంటుండగా ఎవరో తన భుజం మీద చెయ్యి వేశారు. ఎవరా? అని తిరిగి చూస్తే..! ఇంకెవరు? తాను ప్రేమించిన అమ్మాయి. నువ్వేంటి ఇక్కడికి వచ్చావు? పెద్ద భక్తిపరుడవైపోయావా? రా! సినిమాకు వెళ్దాం. ఆమెను చూసి బిత్తరపోయిన ప్రవీణ్ ఖచ్చితంగా నేను రాను అని

చెప్పాడు. కానీ, ఆమె అతన్ని వదిలి పెట్టలేదు. ఎంత అడిగినా రాకపోయేసరికి కోపంతో నేను నీ కొరకు ఆ సినిమా హాల్ బయట ఎదురు చూస్తుంటాను. వస్తే రా! లేకపోతే జీవితంలో నీ ముఖం నాకు చూపించవద్దు అంటూ వెళ్ళిపోయింది. ఏం చేయాలి? దేవుడా! ప్రేయసినా! దేవుడు ఎప్పుడైనా దొరుకుతాడు కాని ప్రేమించిన అమ్మాయి పోతే..! అమో! మరలా దొరకదన్న సైతాను ఆలోచనకు తల వంచాడు. పరుగు పరుగున బయటకు వచ్చి బైక్ స్టార్ట్ చేయబోయాడు. తన స్నేహితుడు ఎంతో బ్రతిమిలాడాడు. అరగంటసేపు ఓపికపట్టు, దయచేసి వెళ్ళొద్దు అని చేతులు పట్టుకొని బ్రతిమిలాడాడు. లేదురా! నేను మరలా ఒక గంటలో వచ్చేస్తాను. వచ్చి ఆయనను నా స్వంత రక్షకునిగా స్వీకరిస్తాను. నా మాట విను అంటూ... దేవుని సన్నిధిని, ఆయన ఇచ్చే రక్షణను నిర్లక్ష్యము చేసి ప్రేయసి కొరకు వేగంగా బైక్ మీద వెళ్తున్నాడు. ఆ అమ్మాయి తన కొరకు హాలు బయట ఎదురుచూస్తూ కనిపించింది. ఆమెను చూసుకుంటూ... లోకాన్ని మరిచిపోయి ముందు ఏమి వస్తుందో చూసుకోకుండా... వేగంగా వస్తున్న లారీని గుద్దుకొని అక్కడికక్కడే తల పగిలి రోడ్డు మీదే, తన ప్రేయసి కళ్ళముందే...! గిలగిల కొట్టుకుంటూ మరణించాడు.

ప్రియ స్నేహితుడా! ప్రవీణ్ పరలోక గుమ్మందాకా వచ్చాడు. జీవితాన్ని మార్చుకోవాలని ఎంతో ఆశ పడ్డాడు. ఒక గంటలో తిరిగి వస్తానన్నాడు కానీ, అంతలోనే ప్రాణం పోగొట్టుకున్నాడు. ఎప్పుడు ఏమి సంభవించునో నీకు తెలియదు. నేడు కాదు రేపు అని వాయిదా వేసి నీ జీవితాన్ని లోకాశలతో, యవ్వనేచ్ఛలతో నాశనం చేసుకొని ప్రవీణ్‌వలె అవకాశాన్ని కోల్పోతావో? లేక నేడే ప్రభువైన యేసును నీ స్వంత రక్షకునిగా అంగీకరిస్తావో నేడే తీర్మానించుకో...!

“యెహోవా మీకు దొరుకు కాలమునందు ఆయనను వెదకుడి. ఆయన సమీపములో ఉండగా ఆయనను వేడుకొనుడి” (యెషయా 55:6).



# స్వస్థతనిచ్చు వాక్యము

ప్రభువునందు ప్రియమైన వారలారా! యేసుక్రీస్తు నామమున అందరికీ శుభములు స్వస్థతనిచ్చు వాక్యము గురించి మనము ధ్యానించుకుందాము.

కీర్తనలు గ్రంథము 107:20లో ఈ విధంగా వ్రాయబడి ఉంది 'ఆయన తన వాక్కును పంపి వారిని బాగు చేసెను'. ఈ వాక్కు లేక వాక్యము అంటే ఏమిటి? అనే విషయం మనము తెలుసుకోవాలి. మనము ఒకసారి యోహాను సువార్త 1:1 చూసినట్లయితే మనకు అర్థమవుతుంది. 'ఆదియందు వాక్యముండెను. వాక్యము దేవుని యొద్ద ఉండెను. వాక్యము దేవుడైయుండెను' అని వ్రాయబడి ఉంది. దేవుడు వాక్యమై ఉన్నాడు. ఆ వాక్యాన్ని మనము విని హృదయములో నింపుకున్నప్పుడు మనము నోరు తెరిస్తే వాక్యమే మన నోటి నుండి వస్తుంది. దేవుడు తన వాక్కును పంపి స్వస్థత పరచినట్లు మనము కూడా మనలో వున్న వాక్యమును వాడి స్వస్థపరచగలము అని నేను మీకు తెలియచేస్తున్నాను. ఆయనను మనలో నింపుకున్నప్పుడు ఆయన కంటే ఎక్కువ అద్భుతాలు మనం చేయగలమని యేసుప్రభువు మనకు చెప్పాడు. ఈ వాక్యము గురించి టి.యల్.ఆస్బార్న్ అనే భక్తుడు ఈ విధంగా చెప్పాడు. 'యేసు వాక్యమైయున్నాడు. ఆయన నాలో ఉన్నాడు. నేను వాక్యాన్ని చదువుతాను, తింటాను కాబట్టి నాలో వాక్యమున్నది. నాకు ఇంకా ఆయన కావాల్సి ఉంటే ఇంకా ఆయన వాక్యాన్ని భోంచేస్తాను. నా హృదయంలో వాక్యముంది. నా పెదవులపైన వాక్యముంది. నా చేతుల్లో ఆయన వాక్యముంది. నా స్వస్థత, నా బలమూ, నా ఆహారమూ, నా జీవము, నా శక్తి అంతా వాక్యమే. ఆయన ఏమై ఉంటున్నాడో, ఆయన వాక్యము కూడా అంతే. వాక్యము నా మనస్సాక్షి. నా వెలుగు, నా విశ్రాంతి, నా తలగడ. నాకు శాంతిని, విజయాన్ని సంతోషాన్ని ఇస్తుంది'. ఇంత గొప్ప సాక్ష్యము మనమంతా ఇవ్వగలిగి ఉండాలి. అప్పుడు మనకు సంపూర్ణ స్వస్థత దొరుకుతుంది.

మనలో చాలామంది బైబిలును ఒక సాధారణ పుస్తకము లాగా చూస్తున్నారు. వాక్యము గురించి వింటుంటారు. బైబిలు గురించి పాటలు పాడుతుంటారు. కాని అపవాది మాటలకు లొంగిపోతుంటారు. మీ నోటి నుండి అస్వస్థత, లేమి, నీరసము, నిరాశ, అనుమానము అనే మాటలు వస్తుంటాయి.

మనము మత్తయి 13:15 మొదటి భాగం చదువుకుందాము. 'ఈ ప్రజలు కన్నులారా చూచి, చెవులారా విని, హృదయములో గ్రహించి మనస్సు త్రిప్పుకొని నా వలన స్వస్థత పొందకుండునట్లు వారి హృదయము క్రొవ్వినది, వారి చెవులు వినుటకు మందములైనవి, వారు తమ కన్నులు మూసికొని యున్నారు' అని యేసుప్రభువు తన దగ్గరికి వచ్చిన ప్రజల గురించి శిష్యులకు చెప్తున్నారు. ఈ వాక్యభాగము శ్రద్ధగా చదివితే మనకు కనబడే విషయమేమంటే చూచే కన్నులు, వినే చెవులు, అర్థము చేసుకొనే హృదయము ఉన్నవారికి స్వస్థత వస్తుందని, ఇక్కడ యేసుప్రభువు దగ్గర చేరిన ప్రజలు స్వస్థత పొందకుండా ఉండాలని సాతాను వారి హృదయాలను క్రొవ్వుతో నింపినది, వారి చెవులను మందము చేసి, వారి కన్నులను మూసివేసింది. అందుకని వారు స్వస్థత పొందలేకున్నారు అని చెప్తున్నారు.

ఇక్కడ యేసుప్రభువు దేవుని వాక్యము, దేవుని రాజ్యమును గురించి చెప్తున్నాడు. పైన చెప్పబడిన జబ్బు లేకుంటే మనకు దేవుని వాక్యము బాగా అర్థమవుతుంది. దేవుని వాక్కే మనకు స్వస్థతనిస్తుంది. దేవుడే వాక్యము, వాక్యమే దేవుడు. ఆ దేవున్ని నమ్మి, ఆయనను మనసులో నింపుకున్నప్పుడు మనకు స్వస్థత కలుగుతుంది. యేసుప్రభువు ఇహలోకంలో ఉన్నప్పుడు మూడున్నర సంవత్సరాల సేవలో ఎంతోమందిని స్వస్థపరిచాడు. అవన్నీ కేవలం యేసుప్రభువు పలికిన మాట వలన జరిగాయి. ఆ మాటే దేవుని వాక్యము. మనము వాక్యానుసారంగా మాట్లాడినప్పుడు ఆయన మన మాట ఆలకిస్తాడు. ఆయన వాక్యాన్ని విని అర్థము చేసుకోవాలి. ఆనాడు యేసుప్రభువు

శిష్యులకు ఈ భాగ్యము లభించింది. మత్తయి 13:16లో యేసుప్రభువు తన శిష్యులతో 'అయితే మీ కన్నులు చూచుచున్నవి గనుక అవి ధన్యములైనవి, మీ చెవులు వినుచున్నవి గనుక అవి ధన్యములైనవి' అని చెప్తున్నాడు. మనము కూడా ఆ ధన్యత కలిగియుండాలంటే వాక్యము బాగా ధ్యానించాలి. 'ఆయన పొందిన దెబ్బల చేత మనకు స్వస్థత కలుగుచున్నది' అని యెషయా 53:5లోనూ, 'ఆయన పొందిన గాయములచేత మీరు స్వస్థతనొందిరి' అని 1పేతురు 2:24లోనూ చూస్తున్నాము. ఇలాంటి వాక్యాలు మన జబ్బులకు మందులుగా పనిచేస్తాయి.

వాక్యము ఇంత శక్తివంతము అని తెలుసుకున్నాక మనము మాట్లాడే మాటలు చాలా నియంత్రణగా మాట్లాడేటట్లు చూసుకోవాలి. ఎందుకంటే సామెతలు 18:21లో 'జీవ మరణములు నాలుక వశము' అని వ్రాయబడింది. యేసుప్రభువును స్వంత రక్షకునిగా స్వీకరించి మనము తిరిగి జన్మించిన తర్వాత మనము వాక్యాన్ని మనసులో నింపుకొని ఉంటాము కాబట్టి మన నాలుక, మన మాట చాలా శక్తిగలవిగా ఉంటాయి. మనము యేసుప్రభువు నామములో స్వస్థత అనగానే స్వస్థత కలుగుతుంది. అందుకనే వాక్యము ద్వారా స్వస్థత కలుగుతుందనే విషయము మీకు తెలియపరచాలనే ఆలోచన నాకు వచ్చింది. 'జ్ఞానము లేక నా ప్రజలు నశించి పోతున్నారు' అని మన విషయంలో దేవుడు బాధపడకూడదు. దేవుడు మనకిచ్చిన వాక్యము ద్వారా 'ఆయన పొందిన దెబ్బలచేత మనకు స్వస్థత కలుగుతుంది' అని చెప్పి మన రోగాలను మనమే స్వస్థపరచుకోవచ్చును. సంపూర్ణ విశ్వాసముతో ఈ విధంగా చేసినప్పుడు దేవుడు తప్పక స్వస్థపరుస్తాడు.

మనము వాక్యము గురించి ఇంకొన్ని విషయాలు తెలుసుకుందాము. రోమా 10:9లో ఈ విధంగా వ్రాయబడి వుంది. 'యేసు ప్రభువని నీ నోటితో ఒప్పుకొని, దేవుడు మృతులలో నుండి ఆయనను లేపెనని నీ హృదయమందు విశ్వసించిన యెడల నీవు రక్షింపబడుదువు'. ఇక్కడ 'రక్షణ' అనే గ్రీకు పదానికి అర్ధము ఆత్మలోనూ, శారీరకంగానూ స్వస్థత పొందుట. ఇంకా కొన్ని అర్ధములు స్వస్థత పదిల పరచుకొనుట, సంపూర్ణముగా చేయుట. ఇవన్నీ మన నోటితో యేసుని ప్రభువని ఒప్పుకున్నప్పుడు పొందుకుంటాము. ఈ ఒప్పుకోవడాన్ని ఇంగ్లీషులో 'కన్ఫెషన్' అంటారు. ఈ కన్ఫెషన్‌కు అర్థమేమంటే మనసులో నమ్మినది నోటితో చెప్పుట. మనము నోటితో చెప్పినపుడు అది జరుగునట్లు చేయుట దేవుని పని. ఇదే విశ్వాసము మనము పొందుకుంటామని నమ్మినవి మాత్రమే మనము పొందుకుంటాము. బైబిలులో వ్రాయబడిన ప్రతి అక్షరము సత్యమే అని మనము నమ్మినపుడు మన నోటి మాటలతో అద్భుతాలు చేయగలమని తెలుసుకుంటాము. దేవుని బిడ్డల నోట నుండి ఏ మాట వచ్చినా దేవుడు దానిని నెరవేరుస్తాడు.

ఈ సంగతులు తెలుసున్న పాఠకులందరూ మీలో ఉన్న వాక్యము ద్వారా స్వస్థత పొందుతూ ఇతరులను స్వస్థపరుస్తూ దేవుని దీవెనలు పొందాలని యేసుక్రీస్తు పేరట వేడుకుంటున్నాను. ఆమేన్!


## గొప్ప ఆహ్వానము

ప్రతినెల రెండవ శుక్రవారము రాత్రి 10 గంటల నుండి ఉదయం 4 గంటల వరకు

**సంపూర్ణ రాత్రి ప్రార్ధన జరుగును.**

స్థలము : యు.సి.యల్.ఐ. చర్చి, బాప్టిస్ట్ ప్రెయర్ హాల్ దగ్గర, ప్రార్ధన కొండ (ఒంగోలు కొండ), కొండమిట్ట, ఒంగోలు - 523 001

మీ వ్యక్తిగత, కుటుంబ అవసరతల కొరకు, అన్ని సమస్యల కొరకు ప్రార్ధనలు చేయబడును

రండి కలిసి ప్రభుని ఆరాధించెదము.

2006 జూలై నెలలో ఆమె పొత్తికడుపు పెద్దదవుతూ వచ్చింది. చివరికి నాలుగు నెలల గర్భిణీ స్త్రీవలె పొత్తి కడుపు పెద్దదయింది. స్కాన్ చేస్తే కడుపులో గడ్డలు ఉన్నట్లు తెలిసింది. భర్త సత్యానందరెడ్డిగారు భయపడ్డారు. ఆపరేషన్ అని తెలుసు. ఆపరేషన్ హైదరాబాద్‌లోనే జరగాలి. కడప ఆస్పత్రిలో పని భారంగా ఉంది. తనను గురించి తను ఆలోచించుకోవాల్సిన సమయం లేదు. ఆదివారం హైదరాబాద్ బయలుదేరాలి. శనివారం ఒక పేషంటుకు అత్యవసర ఆపరేషన్ చెయ్యాలి. ఆమె కడుపులో గడ్డ ఉంది. కడుపు మీద కత్తి పెట్టినప్పుడు కత్తి ఆ గడ్డకు తగిలితే చాలా ప్రమాదం. దేవుని ప్రార్థించి ఆపరేషన్ చేసింది. పేషంటు కోమాలోకి వెళ్ళికి ఆ పేషంటును ప్రభువుకు అప్పజెప్పి ప్రార్థనచేసి ఆదివారం ప్రయాణానికి సిద్ధపడు చుండగా మరొక పేషంటు హాస్పిటల్లో అడ్మిట్ అయింది. వాళ్ళు సరోజిని డాక్టరమ్మే ఖచ్చితంగా ట్రీట్‌మెంట్ ఇవ్వాలని పట్టుబట్టారు. ఆ పేషంటు గర్భవతి. కడుపులో బిడ్డ తల విపరీతంగా పెరిగిపోతుంది. ముందు ఆ శిశువు తలలో నీరు తీస్తే కాని ఆపరేషన్ చేయటానికి వీలు కాదు.

ఆదివారం ఆరాధనకు వెళ్ళి వచ్చి ఆ శిశువుకు తల్లికి ఆపరేషన్ చేసేటప్పటికి రాత్రి పదకొండు అయ్యింది. కాళ్ళు విపరీతంగా వాచినవి. ఆ పేషంటును కూడా ప్రభువుకు అప్పజెప్పి సోమవారం అంతా ప్రయాణం. ఉపవాస ప్రార్థనలో గడిపి ప్రభువా ప్రపంచంలో నీవే ఆదాముకు మొట్టమొదట ఆపరేషన్ చేశావు. (మత్తుమందువంటి) గాఢనిద్ర కలుగజేసి అనిస్తిషనిస్ట్ వయ్యావు. ఆదాము ప్రక్కటెముక బయటకు తీసి మొదటి ఎముకల డాక్టరు వయ్యావు. మాంసముతో శరీరాన్ని పూడ్చి ప్లాస్టిక్ సర్జన్ అయ్యావు. ఆదాము గాయమును మాన్పావు. నేను నీ కుమార్తెను. ఆదాముకు చేసినట్టే నాకు కూడా నీవే ఆపరేషన్ చెయ్యి అని ప్రార్థించింది.

ఆమె విషయం ఆమె ఏమీ ఆలోచించలేదు. ఆదాముకు నెప్పి ఏమీ కలుగుకుండా ఆపరేషన్ చేసిన దేవుని నేను ఆశ్రయించాను అని ఆమె నమ్మారు. ప్రభువును స్తుతిస్తూ ఆపరేషన్ థియేటర్‌లో ప్రవేశించారు. ఆమె పెయిన్ కిల్లర్స్ ఏమీ తీసుకోలేదు. మామూలుగా ఇచ్చే మందులే వాడారు. అంతకంటే ఎక్కువ మందులు ఆమె అడగలేదు. ఆపరేషన్ తర్వాత పది రోజులకు కడప వచ్చారు. పది రోజులు హైదరాబాద్‌లో వుండి కడప వచ్చిన రోజు ఒక పేషంటుకు ఆపరేషన్ చెయ్యాల్సి వచ్చింది. ప్రభువు కృప వలన చాలా విజవంతంగా చేశారు.

మేము ప్రతి కేసులో దేవుని హస్తమును చూస్తాము. ప్రతి పని ప్రార్థనతో ప్రారంభిస్తాము. ఆయన ఇచ్చే జ్ఞానముతో కీలకమైన నిర్ణయాలు తీసుకుంటాము. యాకోబు పత్రికలో జ్ఞానము కొరకు ప్రభువును అడగమని వ్రాసి వుంది అని డా॥ సరోజినిగారు అన్నారు.

ప్రతి దినము దేవుని మహిమ కొరకు ఈ వైద్యవృత్తిని సాగిస్తున్నాము. దేవుని మీద భారం వేసి పని చేసేటప్పుడు టెన్షన్ ఉండదు కదండి అన్నారు. డా॥ పురుషోత్తమరెడ్డిగారి కుమారుడు డా॥ థామస్‌రెడ్డిగారి భార్య నా తోడికోడలు అనూరాధ తాడిపర్తిలో శారదా నర్సింగ్ హోమ్ నడిపిస్తున్నారు. ఆమె చాలా విశ్వాసి. ప్రభువులో విశ్వాసములో చాలా ఎత్తైన కొండకు వెళ్ళారు. ఆమెవలె నేను ప్రభువులో ఎదగాలని ఆశిస్తాను అంటారు.

కీర్తనల గ్రంథము 73:25లో "ఆకాశమందు నీవు తప్ప నాకెవరున్నారు, నీవు నాకుండగా లోకములోనిది ఏదియు నాకక్కరలేదు". ప్రభువు నామమునకు స్తోత్రములు.

**డా॥ సహోజిని, యం.బి.బి.యస్.,యం.డి.,డి.జి.ఓ.,**

**దీప నర్సింగ్ హోమ్, కడప.**

సాక్ష్యము

# పాటిబండ్ల సామ్యేలు

గుంటూరు జిల్లా బుస్సాపుర పాటిబండ్ల గ్రామము సమాజములో వెనుకబడిన ప్రాంతంగా ఉన్న రోజుల్లో పాటిబండ్ల పిచ్చయ్యగారి తండ్రి కులపెద్దగా కుల కట్టుబాటును నడిపించే వాడు. ఆయన సిడిమాసి ఎక్కిన వీరుడుగా గౌరవించబడ్డాడు. ఆ గ్రాములో హైందవ సాంప్రదాయమును గౌరవించి పూజలు, తిరునాళ్ళు జరపటంలో దిట్టగల నాయకునిగా పేరు పొందాడు. సిడిమాను ఊరేగినవాసిగా ప్రజలు గౌరవించేవారు.

సిడిమాను అంటే ఒక పెద్ద సిలువ ఆకారము చేసి ఒక చేతికి ఒక పొట్టేలును కట్టి మరొక చేతికి పశువుల నరాలతో చేసిన తాడుతో మనిషిని వేలాడదీసి ఊరంతా ఊరేగిస్తారు. అలాంటి బాధను తట్టుకొని బ్రతికిన వానిని ఆ గ్రామ హీరోగా ఎంచి అతనికి పోలాలు సిడిమాన్యం ఇస్తారు.

1876లో వచ్చిన దాత కరువులో ఆంధ్రలో లక్షలమంది మరణించారు. అందువలన పాటిబండ్ల పిచ్చయ్యగారు చీమకుర్తి గ్రామానికి వలస వచ్చారు. క్లౌ దొగారు ఆ కరువు నుండి నిమ్న జాతివారిని రక్షించడానికి అనేక మార్గాలు అన్వేషించారు. బకింగ్‌హామ్ కెనాల్‌ను నాలుగు మైళ్ళు త్రవ్వే పనిని చేపట్టి అంటరాని వారిని ఆదుకున్నారు.

ఆయన చీమకుర్తిలో మీటింగ్ పెట్టినప్పుడు పాటిబండ్ల పిచ్చయ్య యవ్వనస్తుడు. భార్యతో కలసి ఆ మీటింగుకు వెళ్ళాడు. అప్పుడు యేసుప్రభువును తన స్వరక్షకునిగా అంగీకరించి భార్య యూనసమ్మతో కలసి బాప్తిస్మము తీసుకున్నారు. పిచ్చయ్య మాట స్వచ్ఛత చూసి క్లౌ దొరగారు పిచ్చయ్య కుటుంబమును రామాయపట్నంకి పంపించారు. అక్కడ ఆయన చదువుకొని బైబిలు శిక్షణ కూడా పొంది తిరిగి చీమకుర్తి వచ్చి దేవుని సేవ చెయ్యటం ప్రారంభించారు.

క్లౌ దొర కాలములోనే ఎ.బి.యం. కాలేజీలో పని చేయుటకు 1895లో ఒంగోలు వచ్చిన బేకరు దొర సేవా కార్యక్రమములు ప్రారంభించేటప్పుడు పన్నెండుగురిని అపొస్తులులవలె ఎన్నుకొని గ్రామాలు తిరుగుతూ సేవ చేశాడు. గోగుమళ్ళ లోతుగారు, తెలగలపూడి ఆశీర్వాదంగార్లతో కలసి పాటిబండ్ల పిచ్చయ్యగారు ఆ పన్నెండుమందిలో ఒకడై సేవ ప్రారంభించాడు. తర్వాత ఒంగోలులో వర్నాక్యులర్ స్కూలు టీచరుగా పనిచేశారు.

పిచ్చయ్యగారికి నలుగురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు. పెద్ద కొడుకు దేవిడ్ టీచరు మేనేజరుగా, మూడవ కుమారుడు సామ్యేలు టీచరు మేనేజరుగా ఉంటే ఆఖరి మారుడు బర్నబాసు 1930లో సంతనూతలపాడు హైయ్యరు చదివి మద్రాసులో ఉద్యోగం చేస్తుంటే ఒంగోలు వాస్తవ్యులు కొడవటికంటి జోసఫ్‌గారి 15వ సంతానమై చీమకుర్తి గవర్నమెంటు హాస్పిటల్లో నర్సుగా పనిచేస్తున్న చిన్నరూతమ్మతో 1931లో వివాహం జరిగింది. వారికి నలుగురు సంతానలో జ్యేష్టుడు పాటిబండ్ల సామ్యేలుగారు. 1940లో చిన్నరూతమ్మను కరీంనగర్ బదిలీ చేశారు.

ఇండియా బైబిల్ మిషన్ పెద్దపల్లిలో మిషనరీలు స్థాపించారు. బర్నబాసుగారు కోచ్‌పోర్టరుగా (సువార్తికునిగా) భువనగిరిలో నియమితుడైనాడు. బర్నబాసుగారి అక్క సంతోషమ్మ పెనిమిటి శృంగారపాటి భూషణంగారు గుంటూరులోని గరల్స్ స్కూలు హెడ్‌మాస్టరుగాను, లూధరన్ మిషన్ ప్రెసిడెంటుగాను ఉండి అస్వస్థులై గవర్నమెంటు ఆస్పత్రిలో యుండగా వారిని చూడటానికి భువనగిరి నుండి గుంటూరు వచ్చాడు. అదే సమయంలో బర్నబాసు తల్లి యూనెసమ్మగారు కూడా చీమకుర్తిలో మరణావస్థలో ఉన్నారు. బర్నబాసుగారు రైలులో సత్తెనపల్లి వచ్చి అక్కడ నుండి నడిచి చీమకుర్తి వచ్చారు. అదే సమయంలో బర్నబాసుగారి భార్య చినరూతమ్మ పెద్దపల్లి ఆస్పత్రిలో అపెండిక్స్ ఆపరేషన్‌లో మరణించింది.

ఆ విధంగా చిన్నతనంలోనే తల్లిని పోగొట్టుకున్న పాటిబండ్ల సామ్యేలు ఒంగోలు మిషన్ బోర్డింగ్ స్కూలులో చేర్చబడ్డారు. సామ్యేలుగారి తండ్రి అయిన బర్నబాసుగారిని భువనగిరి మిషనరీ అయిన జార్జి స్టీవెన్‌సన్‌గారు జనగాం తాలూకా తడిగొప్పుల బాప్టిస్టు పాస్టరుగారైన జాన్ ఫిలిప్‌గారి కుమార్తె కమలమ్మతో ద్వితీయ వివాహం జరిపించారు. చిన్నతనంలో పది సంవత్సరాల వయస్సు నుండి సెలవులలో ఇంటికి వచ్చినప్పుడు తన తండ్రితో కలసి సువార్త సేవకి

వెళ్ళటం సామ్యేలుకు వేడుకగా ఉండేది.

ఒకరోజు తండ్రితో కలసి భువనగిరి వీధులలో యేసు పాటలు పాడుచూ కరపత్రాలు పంచుచుండగా ఆరెస్సెస్ వారు గుంపుగా వచ్చి తండ్రీ కొడుకులను కొట్టుకుంటూ దొర బంగళా దాకా తీసుకొని వచ్చారు. ఈ సన్నివేశాన్ని చూసిన దొరగారు లోపల నుండి తుపాకి తీసుకొని రాగానే అందరూ పారిపోయారు.

1947లో తెలంగాణాలో రజాకార్ల ఉద్యమం ఊపు అందుకుంది. పెద్దపల్లిలో బర్నబాసుగారి ఆస్తి అంతా రజాకర్లు ఆక్రమించుకున్నారు. రెవ. డిక్కు దొరగారు న్యాయస్థానాన్ని ఆశ్రయించి ఆస్తినంతా గెలిచారు. కాని స్వాధీనపరచుకోలేక పోయారు. రజాకర్ల హింసలు ప్రబలినాయి. అప్పుడు బర్నబాసుగారు తన భార్య కమలమ్మను పుట్టింటికి పంపించి నలుగురు పిల్లలతో రైలెక్కి విజయవాడ దగ్గర కొండపల్లిలో రైలు దిగి అడవిలో గుండా యాభై మైళ్ళు నడచి చీమకుర్తి చేరారు.

సామ్యేలు ఒంగోలు బోర్డింగ్‌లో చేరి ఎ.బి.యం. హైస్కూల్లో థర్డుఫాం చీమకుర్తిలో, ఫోర్తుఫాం చదివాడు. 1952లో రామాయపట్నం వెళ్ళి బైబిలు కాలేజిలో చేరాడు. నాటి సెమినరీ ప్రెసిడెంటు అయిన రెవ. బ్లాంబర్డుగారు సామ్యేలును ఎప్పుడు తన వద్దే ఉంచుకొనేవాడు. ఎండాకాలం ఊటి (కొడైకెనాల్) వెళ్ళేటప్పుడు తన వెంట తీసుకొని వెళ్ళాడు. సెమినరీ అయిన తర్వాత 1953లో బాపట్ల ఎ.బి.యం. టీచర్ ట్రైనింగ్ స్కూలులో ట్రైనింగ్ చేశాడు. ఆ రోజుల్లో తండ్రికి దూరంగా ఉండుట వలన మతానికి దూరమై శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ, గంగాధరరావు మొదలగు కమ్యూనిస్టు నాయకుల ప్రసంగాలకి పట్టుబడి కమ్యూనిస్టుగా మారి లీడరు స్థాయికి ఎదిగాడు.

1956లో ఒంగోలు తాలూకా టీచర్ ఫెడరేషన్ కమిటీ మెంబరుగాను, 1958లో సంతనూతలపాడు బ్లాకు సెక్రటరీగా తన సేవలు విస్తరించాడు. 1964లో కమ్యూనిస్టు పార్టీ రెండుగా చీలినపుడు సి.పి.ఐ. పక్షము చేరి సెప్టెంబరు 11న మైనంపాడులో జరిగిన మహాసభలకు సి.పి.యం.కి వ్యతిరేకంగా బ్లాక్ సెక్రటరీగా గొప్ప మెజారిటీతో గెలిచాడు. ఏలూరు మహాసభలలో ఉత్తర నెల్లూరు జిల్లా సెక్రటరీగా ఎన్నికై, 1970 ఫిబ్రవరి 2న ప్రకాశం జిల్లా సెక్రటరీగా ఎన్నికైనారు. 1978 అక్టోబర్ 8,9 తేదీలలో ఆలిండియా మహాసభలు బీహారులోని పాట్నాలో జరిగినప్పుడు ఆలిండియా జోనల్ సెక్రటరీగా ఎన్నికై 14 సెప్టెంబరు 1991న రిటైరైనాడు.

తను ఎన్ని పదవులు చేపట్టినా, ఎన్ని మీటింగులు నడిపించినా తను సంపాదించిన దాని వలన కాని, తనకు తృప్తి, సంపూర్ణ సంతోషం కలుగలేదు. నెమ్మది కలుగలేదు. రిటైరైన తర్వాత తన తండ్రిని చీమకుర్తిలో తరచు కలుసుకుంటూ ఉండేవాడు. ఆయన అప్పటికి 44 సంవత్సరాల నుండి యేసు శిష్యునిగా ఉన్నవాడు. ఆయనతో మాట్లాడినప్పుడు కొంత నెమ్మది కలిగింది.

1970లో ప్రకాశం జిల్లా సెక్రటరీ అయిన తర్వాత విపరీతంగా వివిధ ప్రదేశాలకు ప్రయాణాలు చేయవలసి వచ్చేది. కనుక తన తండ్రి బర్నబాసుగారు పట్టుబట్టి వివాహం చేసుకోవలసిందిగా ఆజ్ఞాపించాడు. 1972 జూలై నెల 20వ తేదీన పొదిలి మిషన్ హాస్పిటల్లో పనిచేస్తున్న శ్రీ కొమ్ము సామ్యేలు, కొండమ్మగార్ల కుమార్తె ప్రమీలతో వివాహం జరిగింది. వివాహం అయిన తర్వాత తన భార్య అన్ని విధాల తనకు తోడునీడగా ఉన్నందున కందుకూరు పట్టణంలో ఒక స్థిర నివాసం ఏర్పరచుకున్నారు. ఇల్లు కట్టుకొని ఆమె అడుగు పెట్టిన వేళావిశేషంతో కమ్యూనిస్టు పార్టీలో జాతీయస్థాయికి చేరుకున్నారు.

అయినా తను పడిన శ్రమకు కాని, సాంఘీక సేవా కార్యక్రమాలకు తగిన నెమ్మదికాని అనుభవములోనికి రాలేదు. 1992 సెప్టెంబరు 14న అంటే రిటైరైన సరిగ్గా సంవత్సరానికి తన తండ్రిగారైన బర్నబాసుగారు తన పిల్లలనందరినీ చీమకుర్తికి పిలిపించి ప్రార్థన కూటము ఏర్పాటు చేసి ఈ విధంగా చెప్పాడు. నా బావమరిది అయిన రెవ. కొడవటికంటి కృపాదానం ఒంగోలులో ఉండి సేవ చేస్తూ తన పరిచర్యను చీమకుర్తిలో పొడిగించాలని నా సహకారం కోరాడు. నేను సమ్మతించగా ఒక పెంకుటిల్లు అద్దెకు తీసుకుని ప్రార్థన ఆరాధన నడిపించాను. తర్వాత రెవ. మార్టిన్ దొరగారు ఫీల్డు బర్సార్ తాటిపర్తి పురుషోత్తంగారితో కలసి చీమకుర్తి వచ్చి ఈ స్థలము కొని ఇచ్చారు. నేను వెడలిపోయే కాలమయ్యింది. ఈ స్థలంలో ఒక చర్చి కట్టాలని నా పెద్ద కుమారుని

(...మిగతా 30వ పేజీలో)

కోరుతున్నాను అన్నాడు. చర్చి కట్టటమంటే మాటలా? లక్షలు కావాలి. కనుక సామ్యేలు ఆ విషయం అంతగా పట్టించుకోకుండా కందుకూరు తిరిగి వచ్చాడు.

ఫిబ్రవరి 6వ తేదీన తన తండ్రి అన్నాహారుల మాని ఉపవాస ప్రార్థన చేస్తున్నాడని కబురు విని చీమకుర్తి వచ్చాడు. తను దేశం కోసం, పార్టీ కోసం ఎంతో శ్రమించి ఏమి సాధించాడు. అంతా పోగొట్టుకున్నాను. కాని తన తండ్రి యేసుప్రభువును 44 సంవత్సరాలు వెంబడించి తన కుటుంబాన్ని సంరక్షించుకున్నాడు. నెమ్మది, తృప్తి ఆయన సంపాదించుకున్నాడు. పరలోకరాజ్యంలో ఆయన సేవలు జ్ఞాపకార్థముగా ఉంచబడినవి. ఆయన ముఖంలో ఆ వెలుగు ఉంది. కనుక తన తండ్రి దీవెనలతో తను నడవాలని నిశ్చయించుకొని తన తండ్రికి వాగ్దానము చేశాడు. తన తండ్రి కుటుంబమంతటితో కలసి మూడు దినములు ఉపవాస ప్రార్థనలు చేశారు.

వెంటనే సంస్థాగతంగా అనేక ఇబ్బందులు ఎదుర్కో వలసివచ్చింది. అయినా దేవుని మీద విశ్వాసంతో 1993 ఫిబ్రవరి 10న చీమకుర్తిలో ఆలయ శంకుస్థాపన జరిగింది. తన మేనమామ రెవ. కొడవటికంటి కృపాదానంగారి రెండవ కుమారుడు రెవ.డా॥ జోసఫ్‌గారు పంపించిన యాభై బస్తాల సిమెంటు పంపించాడు. అదే సమయంలో తను రిటైరైన తర్వాత వచ్చే డబ్బు చేతికి వచ్చింది. కందుకూరులో తన ఇల్లు అమ్ముకొని మొత్తం ఏడు లక్షల నలభై వేలు ఖర్చు చేసి చీమకుర్తి నడిబొడ్డున మంచి చర్చిని నిర్మించాడు. తన తాత రెవరెండు, తన తండ్రి రెవరెండు. తను సెమినరీ చేశాడు. అయినా ఆ చర్చికి ఒంగోలు బాప్టిస్టు సంఘ సెమినరీ తన ప్రాణములు అర్పించిన ది జాన్ క్లౌ మార్టిన్ మెమోరియల్ టౌన్ తెలుగు బాప్టిస్టు చర్చి అని నామకరణం చేసి మే నెల 6వ తేది 1995న ప్రతిష్ఠించారు.

చర్చి ప్రతిష్ఠను కన్నులారా చూచి తన కుమారుడైన సామ్యేలును ఆశీర్వదించిన బర్నబాసుగారు అదే నెల 29న ప్రభువు చెంతకు చేరాడు. ఇప్పుడు ఇనుమడించిన ఉత్సాహంతో దేవుడిచ్చిన ఆరోగ్యంతో తన భార్య ప్రమీలగారి ప్రోత్సాహముతో అనేక చర్చీలు కట్టాలని కంకణం కట్టుకున్నారు.

మొదటిగా కందుకూరుకు అతి చేరువలో ఉన్న కొండముదుసుపాలెం వాస్తవ్యులు వచ్చి మాకు ఒక చర్చి కట్టాలని ప్రాధేయపడ్డారు. అక్కడ తెలుగుదేశం, కాంగ్రెసు పార్టీల తగాదాలతో చర్చి కట్టటం అసాధ్యం అన్నారు. కాని ఒక్క సంవత్సరం మాత్రం కష్టించి చర్చిని పూర్తి చేశారు. 1999లో చర్చి ప్రారంభోత్సవ సభలో ఒక స్నేహితుడు మాట్లాడుతూ వలేటివారిపాలెం దగ్గర 84 గ్రామాలలో అంకభూపాలపురంలోను, పోలేరమ్మ గుడి కొండల మధ్యలో ఉన్నది. అక్కడ క్రైస్తవ ప్రార్థన పెట్టడం అసాధ్యం అన్నారు. పోలేరమ్మ మింగుతాది అన్నారు. సామ్యేలు ఒక నిచ్చెన తీసుకొని వెళ్ళి సుత్తితో పోలేరమ్మ గుడి పైభాగాన పడగొట్టారు. వెంటనే ఆ గ్రామ వాసుకు కూడుకొని అదే స్థలములో చర్చిని నిర్మించసాగారు.

మంగి తెల్లయ్యగారు ఎక్కువగా సహకారం అందించారు. చర్చి ప్రతిష్ఠకు హైదరాబాద్ నుండి జి. సామ్యేలుగారు, హోం మిషనరీ పులుకూరి విక్టర్ అబ్రాహాము గారు మొదలగు వారు వచ్చారు. సామ్యేలుగారు మార్టూరు గ్రామములో 15 సంవత్సరాలు టీచరుగా పనిచేసి యున్నారు. ఆ గ్రామ పెద్దలు ఎండ్లూరి కోటయ్యగారు, సామ్యేలుగారి దగ్గరు వచ్చి తమ గ్రామములో చర్చి నిర్మించమని ఒత్తిడి చేశారు. ఆ ఆలయ ప్రతిష్ఠకు విక్టర్ అబ్రాహాముగారితో ఆస్ట్రేలియాలోని ప్రభువు బిడ్డలు కొందరు హాజరయ్యారు. తర్వాత పోలినేని చెరువు గ్రామములోను, సింగమనేనిపల్లె గ్రామములోను, 2004లో వర్ల్పారువారిపాలెం గ్రామములోను మూడు చక్కని చర్చీలు దైవబలముతో నిర్మించారు.

# దశమ భాగము

**మనము దశమ భాగమిస్తే దేవుడు ఆశీర్వాదాలనిస్తానని వాగ్దానం చేశాడు**

దేవుడు తన ప్రజలను ఆశీర్వదించగోరుచున్నాడు. మనకు నిజంగానే ఆయన ఆశీర్వాదాలు కావాలి. అయితే, మనం వాటిని పొందటానికి దేవుడు కొన్ని నియమాలు విధించాడు. దేవుడు తన ప్రజల నుండి కోరుతున్న ప్రధానమైన వాటిలో ఒకటి మనం ఆయనకు దశమ భాగాలు అర్పించడం. దశమభాగము అంటే పదియవ వంతు లేదా ఒకని ఆదాయంలో 10%. హెబ్రీ. 7:1,2,6 ప్రకారం మొదటగా అబ్రాహాము మెల్కీసెదెకుకు పదియవ వంతు అర్పించాడు. 'నీవు నాకిచ్చు యావత్తులో పదియవ వంతు నిశ్చయముగా నీకు చెల్లింతునని మ్రొక్కుకొని' నప్పుడు యాకోబు దశమ భాగము అర్పిసానని దేవునికి ప్రమాణం చేశాడు (ఆది. 28:22).

'భూధాన్యములలోనేమి వృక్షఫలములలోనేమి భూఫలములన్నిటిలో దశమభాగము యెహోవా సొమ్ము. అది యెహోవాకు ప్రతిష్ఠితమగును' అని దేవుడు తన ప్రజలకు చెబుతున్నాడు (లేవి. 27:30-33). 'ఇదిగో లేవీయులు చేయు సేవకు, ... నేను ఇశ్రాయేలీయుల దశమ భాగములన్నిటిని వారికి స్వాస్థ్యము ఇచ్చితిని' అని దేవుడు చెప్పాడు (సంఖ్యా. 18:21). దీనికి ప్రతిగా లేవీయులు కూడా దశమభాగము అర్పించవలెనని ఆజ్ఞాపించబడింది (సంఖ్యా. 18:25-32). కొన్ని సంఘాలలో పాస్టర్లు సమృద్ధిగా, ఎక్కువగా ధనము పొందుతూ స్వల్పంగా మాత్రమే ఇచ్చుటను గురించి ఎంతో తరచుగా వింటున్నాను. లేవీయులు దశమభాగములు అర్పించుట మాత్రమే కాదు గాని తాము పొందు వాటిలో శ్రేష్టమైన దశమ భాగము (10%) తప్పక అర్పించాలని వారికి చెప్పబడింది.

**తన ప్రజలు నిజంగా తనను ప్రేమిస్తున్నారో లేదో చూచుటకు, దశమ భాగముల సమర్పణ వాస్తవంగా దేవుడు నియమించిన ఒక పరీక్ష**

మనకు కలిగియున్న సమస్తము దేవునికి చెందినది. 'భూమియు దాని సంపూర్ణతయు లోకము దాని నివాసులును యెహోవావే' అని కీర్తన 24:1 చెప్తుంది. అయినప్పటికీ దేవుడు తన పని కోసం 10% తిరిగి తనకు ఇవ్వమని అడుగుతున్నాడు. సగటు సంఘ సభ్యుడు దశమ భాగంగా తాను తిరిగి దేవునికి అర్పించు దానికంటే ఎంతో ఎక్కువ డబ్బు వృధాగా ఖర్చు చేస్తున్నాడని తెలిపే అధ్యయనాలు దడ పుట్టిస్తున్నాయి. అటువంటి ప్రజలు, ఈ రకమైన తమ జీవితాలను దేవుడు ఆశీర్వదిస్తాడని అనుకుంటే, అట్టివాడు మలాకీ 3:6-12లో దేవుడు ఏమి చెబుతున్నాడో తప్పక చదవాలి. దేవుడు తన నిబంధన ప్రజలతో వాదిస్తున్నాడు, 'మీరు నా తట్టు తిరిగిన యెడల నేను మీ తట్టు తిరుగుదునని సైన్యములకు అధిపతియగు యెహోవా సెలవిచ్చెను'. 'మానవుడు దేవుని యొద్ద దొంగిలునా? అయితే మీరు నా యొద్ద దొంగిలితిరి. దేని విషయము మేము నీ యొద్ద దొంగిలితిమని మీరందరు. పదియవ భాగమును, ప్రతిష్ఠితార్పణలను దొంగిలుట' మానవలెనని దేవుడు ఎంతో విశేషంగా వేలెత్తి చూపుతున్నాడు! సైన్యములకు అధిపతియగు యెహోవా, ఆకాశపు వాకిండ్లను విప్పి పట్ట జాలనంత విస్తారంగా దీవెనలు కుమ్మరిస్తానని సెలవిచ్చు చున్నాడు.

**మనము దశమ భాగము సమర్పించిన యెడల దేవుడు ఎంతో విశిష్టమైన నాలుగు దీవెనలు మనకు దయచేస్తాడు**

మనము పదియవ భాగము సమర్పించిన యెడల దేవుడు సమృద్ధిని వాగ్దానం చేస్తున్నాడు! 'నా మందిరములో ఆహారముండునట్లు పదియవ భాగమంతయు మీరు నా మందిరపు నిధిలోనికి తీసికొని రండి; దీని చేసి మీరు నన్ను శోధించిన యెడల నేను ఆకాశపు వాకిండ్లను విప్పి, పట్టజాలనంత విస్తారముగా దీవెనలు కుమ్మరించెదనని సైన్యములకు అధిపతియగు యెహోవా సెలవిచ్చుచున్నాడు (మలాకీ 3:10).

దశమభాగము అర్పించినప్పుడు దేవుడు మన

# సువార్తలలోని యేసు కథ



యేసుప్రభువు తన పన్నెండుమంది శిష్యులతో కలసి ఫిలిప్పుదైన సిసారియా ప్రాంతమునకు వచ్చాడు ఇది అన్యజనుల ప్రాంతంగా భావిస్తారు. పాలస్తీనా దేశమునకు ఉత్తర ప్రాంతము. దమస్కు పోయే రాజబాట ఉంది. తూరు సీదోనుల ప్రాంతమునకు ప్రయాణం చేస్తుంటే ఎదురుగా హెర్మోను పర్వత ప్రాంతము ఎత్తైన పర్వత ప్రాంత శిఖరాన మంచు నిండి వుంటుంది.

ఒకరోజు సాయంకాలం ప్రభువు ఆ పర్వతము దగ్గరగా వచ్చినప్పుడు పేతురు యాకోబు యోహాను తప్ప మిగిలిన తొమ్మిది మంది శిష్యులను దగ్గరలో ఉన్న ఒక గ్రామములో వేచి ఉండమని పర్వతము కొంతవరకు ఎక్కి ఆ రాత్రి ఆయన తన వెంబడి వున్న ముగ్గురిని ఒకచోట నిలిపి తను కొంచెం పైగా ప్రార్థించుటకు వెళ్ళాడు. చాలాసేపు ప్రార్థన చేస్తుంటే శిష్యులు నిద్రపోయారు.

మసక వెలుతురులో రాత్రి ఆఖరు జాములో శిష్యులు నిద్రమత్తులోనే యేసు యొక్క నిజరూపమును ఆయనతో మాట్లాడుతున్న మోషేను ఏలియాను చూశారు. వారిద్దరు వెళ్ళిపోవడం చూసి వారిని వెళ్ళకుండా ఆపాలని పేతురు మాట్లాడాడు. అయితే ఒక మేఘము వారిని కమ్మివేసింది. దేవుని స్వరము విన్నారు. భయపడి బోర్లా పడ్డారు. లేచి చూస్తే యేసు తప్ప మరెవరు వారికి కనబడలేదు. ప్రభువును వెంబడిస్తూ కొండదిగుతున్నారు. మనుష్యకుమారుడు మృతులలో నుండి లేచినప్పుడేగాని అంతకుముందు మీరు చూచిన వాటిని ఎవరితోను చెప్పవద్దని యేసు వారికా జ్ఞాపించాడు. అప్పుడు మరలా శిష్యులతో తర్కము మొదలైంది. మృతులలో నుండి లేచుట అంటే ఏమిటి? అని వారు తర్కించుకొని ఇప్పుడు యేసు యొక్క నిజ స్వరూపము చూచారు. మోషే, ఏలియాలు ఆయనతో మాట్లాడటము, యేసు యెరూషలేములో నెరవేర్చబోవు కార్యక్రమము, ఆయన మరణమును గూర్చినది కొంచెం కలతగా విన్నారు.

ఇప్పుడు యేసును గురించి కొంత అర్థమయింది. ఈయన మెస్సయ్య. అయితే ఏలియా రావాలి కదా? అదే ఆయనను అడిగారు. అందుకు యేసు ఏలియా వచ్చి వెళ్ళాడు అని చెప్పాడు. అసలు యేసు శిష్యులలో ఎక్కువమంది ముందు ఆ ఏలియా యొక్క శిష్యులేనని పూర్తిగా గ్రహింపునకు వారు రాలేదు. అసలు యేసు యెరూషలేము వెళ్ళి తర్వాత పాపాత్ముల చేతికి అప్పగింపబడి, మరణమునొంది, మూడవ దినమున లేస్తాడని ఆయన చెప్పిన మాటలు విన్నారు కాని ఎవరూ ఆలోచించలేదు.

శిష్యులు చిన్నతనము నుండి రాబోవు ఏలియాను గురించి రాబోవు మెస్సయ్యను గురించి వింటున్నారు. కాని వారిని గురించి రకరకాల కబుర్లు శాస్త్రులు, యాజకులు ఎవరికి తోచినది వారు ఇదే యథార్థము అని చెప్తున్నారు. ఇప్పుడు యేసు –ఏలియా యోహాను పేరు మీద వచ్చాడు మరణించాడు అని చెప్పినా అది కూడా వారు విలువైనదిగా తీసుకోలేదు. ఎందుకంటే కొంచెం సేపటికి ముందే వారు ఏలియాను యేసుతో చూశారు.

దేవుని ఆత్మ విషయాలను లౌకికముగా చూడటంవల్ల దేవుని విషయాలు ఎవరూ గ్రహించలేరు. కాని మేము గ్రహించాము అని ఎవరికి వారే సరిపుచ్చుకుంటారు. ఈ సమస్య పూర్తిగా అవగాహనకు రాకపూర్వమే వారు ఈ లోక సమస్యలలోకి దిగివచ్చారు. ఇప్పుడు వారికి ఎదురుగా పెద్ద జనసమూహము. రాత్రి ఇక్కడ నిలిచిపోయిన తొమ్మిదిమంది శిష్యులతో స్థానికులు వాదోపవాదాలు చేస్తున్నారు. ఈ దృశ్యము వారిని ఏలియాను గూర్చిన సత్యము యేసు ద్వారా తెలుసు కోనీయకుండా చేసింది. వారు ఈ సత్యాన్ని పూర్తిగా తెలిసికొని యుంటే వారు యేసును శ్రమలకాలంలో ఆయనను విడిచి పోయేవారు కారు.

పిలాతు కూడా యేసుతో సత్యమనగా ఏమిటి? అని అడిగి, ఆ సత్యమును గూర్చి ప్రభువు వివరణ వినకుండా బయటకు వెళ్ళిపోయి సత్యమును గూర్చి తెలిసికొన గలిగిన ఒకే అవకాశం పోగొట్టుకున్నాడు.

(26వ పేజీ తరువాయి...)

పంటలను కాపాడెదనని వాగ్దానం చేస్తున్నాడు, 'మీ పంటను తినివేయు పురుగులను నేను గద్దించెదను, అవి మీ భూమి పంటను నాశనము చేయవు, మీ ద్రాక్షాచెట్లు అకాల ఫలములను రాల్పకయుండును' (మలాకీ 3:11).

మనము పదియవ భాగమర్పించిన యెడల, ఈ ధన్యతలు నిశ్చయముగా కలుగుతాయని దేవుడు వాగ్దానం చేస్తున్నాడు. 'దీని చేసి మీరు నన్ను శోధించుడి' అని దేవుడు 10వ వచనంలో చెబుతున్నాడు. బైబిల్లో దేవుని శోధించుటకు మనకు అనుమతించిన ఏకైక సందర్భం ఇది ఒక్కటే. మరి ఇక్కడి అది ఒక ఆజ్ఞ ఆయన ఆజ్ఞాపిస్తున్నాడు. తన ప్రజలు పదియవ భాగము సమర్పించిన యెడల దేవుడు నిశ్చయముగా వారిని దీవిస్తాడు.

దశమ భాగము ఎవరికి అర్పించబడింది?

'నీ వచ్చుబడిలో పదియవ వంతు చెల్లించి, అది లేవీయులకును పరదేశులకును తండ్రిలేని వారికిని విధవ రాండ్రకును ఇయ్యవలెను' ద్వితీ. 26:12. దశమభాగము కేవలం సంఘమునకు కాక, 'పరదేశులకును, తండ్రిలేని వారికిని, విధవరాండ్రకును' ఇయ్యబడింది. జాగ్రత్త, దేవుని రాజ్య నిర్మాణం కోసం ఫలానా వారికి ఇవ్వండి అని ఎవరూ మీతో చెప్పకుండునట్లు చూచుకోండి. 'సణుగు కొనకయు బలవంతముగా కాకయు ప్రతివాడును తన హృదయములో నిశ్చయించుకొనిన ప్రకారము ఇయ్యవలెను; దేవుడు ఉత్సాహముగా ఇచ్చువానిని ప్రేమించును' 2కొరింథీ. 9:7.

**దశమభాగమిచ్చుటలో న్యాయబుద్ధి అవశ్యము**

'తరువాత నీవు నీ దేవుడైన యెహోవా సన్నిధిని – నీవు నాకాజ్ఞాపించిన నీ ఆజ్ఞలన్నిటి చొప్పున నా యింట నుండి ప్రతిష్టితమైన దానిని తీసివేసి, లేవీయులకును పరదేశులకును తండ్రిలేని వారికిని విధవరాండ్రకును నేనిచ్చియున్నాను. నీ ఆజ్ఞలలో దేనిని నేను మీరలేదు, దేనిని మరచిపోలేదు'. 'నీ పరిశుద్ధాలయమగు ఆకాశములో నుండి చూచి, నీ జనులైన ఇశ్రాయేలీయులను ఆశీర్వదింపుమని చెప్పవలెను' ద్వితీ. 26:13,15.

నాకున్న దానిలో దశమభాగం దేవునికి అర్పించలేను అని చాలమంది చెప్పడం ఎంత ఆశ్చర్యం! వారికి దేవుడు స్పష్టంగా యిలా చెబుతున్నాడు. 'నీవు నన్ను నమ్ముట లేదు, అదే నీ సమస్య! దీని చేసి మీరు నన్ను శోధించిన యెడల, నేను ఆకాశపు వాకిండ్లను విప్పి, పట్టజాలనంత విస్తారముగా దీవెనలు కుమ్మరించెదనని సైన్యములకధిపతియగు యెహోవా సెలవి'చ్చి యుండలేదా?

'కొంచెముగా విత్తువాడు కొంచెముగా పంట కోయును, సమృద్ధిగా విత్తువాడు సమృద్ధిగా పంటకోయును' 2కొరింథీ. 9:6. దేవుడు ద్వితీయోపదేశకాండములో దశమ భాగము నిచ్చుట యొక్క ప్రాముఖ్యతను చర్చించినప్పుడు, ఆయన ఈ చర్చను ఈ మాటలతో ముగించాడు, 'నీ దేవుడైన యెహోవా నీవు చేయు నీ చేతి పని అంతటిలోను నిన్ను ఆశీర్వదించునట్లు...' మన పక్షంగా మనం దేవుని యెడల నమ్మకముగా ఉండిన యెడల తన పక్షంగా తాను నమ్మకముగా ఉంటానని వాగ్దానం చేస్తున్నాడు. దేవుడు తన వాగ్ధానాలను నెరవేర్చుతాడని మనం నమ్ముతున్నామా?

# North East West South వార్తలు

## ఛత్తీస్‌ఘర్‌లో 11 మంది పాస్టర్ల అరెస్ట్

ఛత్తీస్‌ఘర్‌లో సర్జుగా జిల్లాలోని ఒక గ్రామంలో ఫిబ్రవరి 17వ తేది రాత్రి జరుగుతున్న ఒక ప్రార్ధన కూడికపై బి.జె.పి. గూండాలు దాడిచేసి పాస్టర్లను, విశ్వాసులను కొట్టారు. ఈ కూడికకు పలువురు పాస్టర్లు హాజరయ్యారు. స్థానిక క్రైస్తవ సంఘం పోలీసుల అనుమతి పొందిన తర్వాతనే ఈ ప్రార్ధన కూడికను ఏర్పాటు చేసింది. దాడికి బి.జె.పి. శాసనసభ్యుడు నాయకత్వం వహించాడు.

అక్కడ మతమార్పిడిలు జరుగుతున్నవని ఆ శాసన సభ్యుడు ఫిర్యాదు చేయగా, పోలీసులు వచ్చారు. అప్పటికే బి.జె.పి. గూండాలు బ్యానర్లు, బైబిళ్ళు చించివేశారు. మైకులు విరగ్గొట్టారు. ఇంత జరిగినా పోలీసులు గూండాలకు మద్దతు పలికి 11 మంది పాస్టర్లను అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌కు తీసుకువెళ్ళారు. వారిపై కేసు నమోదు చేశారు.
**కందమాల్ జిల్లాలో హత్య :** ఒరిస్సాలోని కందమాల్ జిల్లాలో రుదంగియా అనే గ్రామంలో ఆదివాసి క్రైస్తవుని ఫిబ్రవరి 19వ తేదీన హిందూత్వ గూండాలు దారుణంగా హత్య చేశారు. ఈ క్రైస్తవుని అడవులలోకి తీసుకుపోయి హత్య చేసినట్లు పోలీసులు తెలిపారు. అరెస్టు జరుగలేదు.

## క్రిస్టియన్ మిషనరీ స్కూళ్ళకు త్వరలో ప్రభుత్వ సహాయం

క్రైస్తవ మైనారిటీ పాఠశాలలకు రాష్ట్రప్రభుత్వం ఆర్థిక సహాయం చేయడానికి నిర్ణయించింది. 1255 పాఠశాలల్లోని 44 వేల 962 మంది విద్యార్థులకు టీచర్ల కొరత తీర్చనున్నది. ఒక్కొక్క విద్యార్థిపై సుమారు అయిదు రూపాయలు నెలకు ఖర్చు చేయాలని సంకల్పించింది. స్కూళ్ళ విద్యాశాఖ ప్రతిపాదనలపై ముఖ్యమంత్రి స్థాయిలో త్వరలో నిర్ణయాలు తీసుకుంటారని తెలిసింది. మన రాష్ట్రంలో క్రైస్తవ యాజమాన్యాల నిర్వహణలో 1355 ఎయిడెడ్ స్కూళ్ళు పనిచేస్తున్నాయి. వీటిలో టీచర్ల కొరత అధికంగా వుంది. టీచర్ల కొరత వల్ల 44,962 మంది విద్యార్థులకు విద్య లభించటం లేదు. ఈ స్కూళ్ళు అధికశాతం ఎస్సీ, ఎస్టీలు నివసించే ప్రాంతాలలో వున్నాయి. వీటికి 7,230 మంది ఉపాధ్యాయుల అవసరం వుంది. కాని, ప్రస్తుతం 4544 మంది వున్నారు ఎయిడెడ్ స్కూళ్ళలో కొత్తగా నియమించబడే టీచర్లకు గత తెలుగుదేశం ప్రభుత్వం ఎయిడ్ ఇవ్వటం నిలిపేసింది. దీని ఫలితంగా రిటైరైన టీచర్ల స్థానంలో క్రొత్త వారి నియామకం జరగలేదు. కావున టీచర్ల కొరత కారణంగా విద్యా కుంటుపడింది. ఈ వాస్తవాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్ళారు. విషయాలు తెలుసుకుని, సమగ్ర నివేదిక ఇవ్వాలని అధికారులను, ఆయన ఆదేశించారు. ఆ పిమమట విద్యాశాఖ అధికారులు ఒక నివేదిక రూపొందించి ప్రభుత్వానికి సమర్పించారు. ప్రభుత్వ ఉన్నతాధికారులు దీన్ని ఆమోదించారు. త్వరలో ముఖ్యమంత్రికి అందజేస్తామని, ఆయన ఏర్పాటు చేసే సమావేశంలో చర్చలు జరిపిన తర్వాత తగు నిర్ణయాలు తీసుకుంటారని ఒక ఉన్నతస్థాయి అధికారి చెప్పారు. ఏదో ఒక విధంగా క్రిస్టియన్ మిషనరీ స్కూళ్ళను ఆదుకొనకపోతే, అవి మూతబడతాయని, దీనివల్ల ఎస్సీ, ఎస్టీ పిల్లలకు విద్య దూరమవుతుందని అధికార వర్గాలు పేర్కొన్నాయి.